

08 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఖమ్మం

సోమవారం | 04 డిసెంబర్ 2023 | www.navatelangana.com

నవ శకానికి నాంది...!

- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలది చారిత్రాత్మక తీర్పు
- భారీ మెజారిటీ అందించిన ప్రజలకు శిరస్సు వంచి వందనాలు
- సుపరిపాలన అందించి తెలంగాణ ప్రజల రుణం తీర్చుకుంటాం



8లో...

అవినీతి లేని ప్రజాస్వామ్య పాలనను ప్రజలు బలంగా కోరుకున్నారు

- విజయం సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు



8లో...



హస్తం హవా..

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదింట తొమ్మిది స్థానాల్లో గెలుపు
- భారీ మెజార్టీలతో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థులు
- ఖమ్మం జిల్లాలో ఐదుకు ఐదు నియోజకవర్గాలు 'హస్త'గతం
- 50వేలకు పైగా మెజార్టీ సాధించిన పొంగులేటి, కోరం
- కొత్తగూడెంలో సీపీఐ అభ్యర్థి కూనంనేని విజయదుందుభి
- మళ్లీ బీఆర్ఎస్‌కు ఒక్కటే స్థానం...భద్రాచలంలో తెల్లం విజయం

తెలంగాణ సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓటర్లు ఏకపక్ష తీర్పు ఇచ్చారు. కనీవినీ ఎరుగని రీతిలో కాంగ్రెస్ అభ్యర్థులకు మెజార్టీలు కట్టబెట్టారు. ముగ్గురు అభ్యర్థులు ఏకంగా 50వేలకు పైగా ఆధిక్యత సాధించడం ఖమ్మం ఖిల్లాపై కాంగ్రెస్ పట్టు ఎప్పటికీ సడలదనే సంకేతాన్ని ఇచ్చింది. పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏకంగా 56,650 మెజార్టీ పొందారు. ఆయనతో పాటు ఇల్లెందు నుంచి కోరం కనకయ్య 55వేలకు పైగా సాధించగా..ఖమ్మంలో తుమ్మల నాగేశ్వరరావు 45వేలకు పైగా ఆధిక్యత దక్కించుకున్నారు. గత రెండు ఎన్నికల మాదిరిగానే ఈసారి కూడా బీఆర్ఎస్‌ను ఒక్కస్థానానికే పరిమితం చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచి పార్టీ ఫిరాయించిన నేతలకు ఓటర్లు సరైన గుణపాఠం చెప్పారు. గత శాసనసభలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం లేదు. ఈసారి ఆ లోటును తీర్చుతూ కొత్తగూడెం నియోజకవర్గం నుంచి సీపీఐ అభ్యర్థిగా కూనంనేని సాంబశివరావు 22వేలకు పైగా మెజార్టీతో గెలుపొందారు.

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



కొత్తగూడెం



పంతం నెగ్గించుకున్న పొంగులేటి...

పాలేరు నియోజకవర్గం నుంచి గెలిచిన కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి దాదాపు పంతం నెగ్గించుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఒక్క బీఆర్ఎస్ అభ్యర్థిని కూడా అసెంబ్లీ గేటు తాకనీయనని ఆయన శపథం చేశారు. అయితే ఒకప్పుడు ఆయన ప్రధాన అనుచరుడు, భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు నెగ్గడంతో పొంగులేటి ఆశించిన పదికి బదులు తొమ్మిది మంది మాత్రం అసెంబ్లీ గేటు తాకలేకపోయారు. రేపోమాపో తెల్లం కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటుండటం చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి పొంగులేటితో పాటే కాంగ్రెస్‌లో చేరిన తెల్లం వెంకట్రావు భద్రాచలం నుంచి తనకు కాంగ్రెస్ టిక్కెట్ దక్కే అవకాశం లేకపోవడంతో వెంటనే పూర్వాశ్రమానికి వెళ్లారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా టిక్కెట్ దక్కించుకుని విజయం సాధించారు. పొంగులేటి రాజకీయ అరంగేట్రం చేసిన నాటి నుంచి ఆయన వెంటే నడిచిన తెల్లం పార్టీ ఫిరాయింపు అప్పట్లో పెద్ద చర్చగా మారింది.

పువ్వాడకు భారీ షాకిచ్చిన తుమ్మల...

పాలేరు నుంచి బీఆర్ఎస్ టిక్కెట్ రాకపోవడంతో కాంగ్రెస్‌లో చేరిన తుమ్మల నాగేశ్వరరావు సామాజిక సమీకరణాల దృష్ట్యా ఆ నియోజకవర్గం నుంచి కాకుండా ఖమ్మం నుంచి బరిలో నిలిచారు. ఎన్నికల ప్రచారంలో దాదాపు ప్రతిరోజూ ఇరువురు దుమ్మెత్తి పోసుకున్నారు. ఒకరినొకరు వ్యక్తిగతంగా రకరకాల పోలికలతో విమర్శించుకున్నారు. అభివృద్ధి పరంగా ఇద్దరూ మెరుగుదల కనబరిచినా... పువ్వాడ హయాంలో

మిగతా 2లో...



మధిర



పాలేరు



ఖమ్మం



ఇల్లందు

ఎమ్మెల్యేగా నాల్గోవసారి భట్టి విజయం

- **33,665 మెజారిటీతో ఘనవిజయం**
- **సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

నవతెలంగాణ-మధిర/ ముదిగొండ

తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు ఆదివారం వెల్లడయ్యాయి. మధిర నియోజకవర్గ నుండి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజుపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క 33,665 ఓట్ల అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. మధిర నియోజకవర్గంలో సీపీఐ(ఎం) నుండి పాలడుగు



భాస్కర్ 6,520, బీఆర్ఎస్ పార్టీ నుండి లింగాల కమల్ రాజ్ 73,038, బీజేపీ నుండి పేరుమలపల్లి విజయరాజు 1,998, 11 మంది ఇండిపెండెంట్‌లపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భట్టి విక్రమార్క నాలుగోసారి 1,07,817 ఓట్లు సాధించి, 33665 మెజారిటీతో విజయాన్ని సాధించారు.



ముదిగొండ మండలంలో 48, 157 మంది ఓటర్లు ఉండగా 43,304 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల పోలింగ్లో మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్కకు 23,933 ఓట్లు వేశారు. తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి లింగాలకు 15,548 ఓట్లు వచ్చాయి. 8210 ఆధిక్యతతో మల్లు భట్టి విక్రమార్క మండలంలో సత్తా చాటారు. సిపిఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ 2.111 ఓట్లు వచ్చాయి. మధిరలో భట్టి విక్రమార్క, లింగాల, పాలడుగుతోపాటు, బిజెపి అభ్యర్థితో 11 మంది స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల్లో పోటీలో నిలిచారు. 346 మంది ఓటర్లు నోటాకు వేశారు. ఇతరులకు 1,366 ఓట్లు పోలయ్యాయి. మధిర నియోజకవర్గంలో 33,665 వేల భారీ మెజార్టీతో, సమీప బీఆర్ఎస్ అభ్యర్థి లింగాలపై మల్లు భట్టి విక్రమార్క నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించారు. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ జెండాలతో ర్యాలీ చేసి సంబరాల నిర్వహించి బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య, నాయకులు చిన్నపంగు శివ, ఏలూరి హనుమంతరావు, చిన్నపంగు రంజిత్‌కుమార్, రజిని కుమార్, వడ్డే మాధవరావు, వడ్డె శ్రీనివాసరావు, మునగాల వీరబాబు, రాయబారం శంకర్, తాళ్లూరి మల్లయ్య, తాళ్ల శ్రీను, మందరపు ఉపేందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ బిబ్లాక్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు, యడవల్లి గ్రామసర్పంచ్ చెరుకుపల్లి వెంకటేశ్వర్లు, న్యూలక్ష్మీపురం గ్రామ సర్పంచ్ వాకదాని కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నాపై గెలుపొందిన తుమ్మలకి అభినందనలు

- **బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్**

నవతెలంగాణ-ఖమ్మం



ఎన్నికల ఫలితాలకు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ హృదయపూర్వకంగా స్వీకరిస్తున్నానని, నాపై గెలుపొందిన తుమ్మల నాగేశ్వరరావుకి నా అభినందనలు, శుభాకాంక్షలు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలలో గెలుపు, ఓటమిలు సహజం, దాన్ని స్పోర్టివ్‌గా తీసుకుని ముందుకు పోతానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలను గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న దరిమిలా వారికి శుభాకాంక్షలు తెలిపారు. మంచి పరిపాలన అందిస్తారని ఆశిస్తున్నానన్నారు. నా విజయాన్ని కాంక్షిస్తూ ఇప్పటి వరకు పని చేసిన బీఆర్ఎస్ శ్రేణులకు, కార్యకర్తలకు, మీడియా, అభిమానులకు పేరు పేరును ధన్యవాదాలు తెలిపారు.

'హస్తం' హవా..

మొదటిపేజీ తరువాయి

భూ కబ్జాలు, మట్టి, రియల్ దందాలు పెరిగాయనే అభిప్రాయం జనంలో బలంగా ఉంది. ఖమ్మంలో పుల్ల కదలాలన్నా అజయ్ అనుమతి ఉండాల్సిందే...అనే ధోరణి పువ్వాడను ఓడగొట్టిందని విశ్లేషకులంటున్నారు. పోలీసు వ్యవస్థను చెప్పుచేతల్లో ఉంచుకోవడం, కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం, శివారు ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం, రైతుబజార్లు, బస్టాండ్ల విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు, మమత ఆస్పత్రి, దాని పరిసర ప్రాంత స్థలాలపై వివాదాలు, కార్పొరేటర్లను ఇష్టానుసారంగా దూషించటం, ఆ ఆడియోలు, వీడియోలు బయటకు రావడం, కార్పొరేటర్లు దూరం కావడం, అన్నింటికి మించి తన సామాజిక వర్గ ఓటర్లు తిరస్కరించటం, ముస్లిం మైనార్టీలు వ్యతిరేకించడం ...ఇలా పలు కారణాలతో పువ్వాడ ఓటమి పాలయ్యారని చెబుతున్నారు. రఘునాథపాలెం మండలం, నగరంలోని మురికివాడల్లో ఓటుకు రూ.5వేలకు పైగా పంచడం, మిగిలిన ప్రాంతాల్లో రూ.3వేల చొప్పున ఇవ్వడంతో ఓటర్ల మధ్య వ్యత్యాసం చూపారనే వాదన కూడా ప్రజల్లోకి వెళ్లి ప్రతికూల ఫలితాన్ని చూపింది.

గెలిచిన వెంటనే పార్టీ ఫిరాయించిన నేతలకు గుణపాఠం

2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీల నుంచి గెలిచిన వెంటనే పార్టీ ఫిరాయించి బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు ఓటర్లు సరైన గుణపాఠం చెప్పారు. పాలేరు నుంచి కందాల ఉపేందర్‌రెడ్డి, ఇల్లెందు నుంచి బాణోత్ హరిప్రియ, పినపాక నుంచి రేగా కాంతారావు కాంగ్రెస్‌ను వీడగా...సత్తుపల్లి, అశ్వారావుపేట నుంచి సండ్ర వెంకటవీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు టీడీపీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. వీరితో పాటు స్వతంత్ర అభ్యర్థిగా రాములునాయక్ పొంగులేటి సహకారంతో గత ఎన్నికల్లో నెగ్గి బీఆర్ఎస్‌లో చేరినా ఆ పార్టీ నుంచి ఈ ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వలేదు. ఇలా పార్టీలు మారిన ప్రతి ఒక ఎమ్మెల్యేకు ఈ ఎన్నికల్లో ఓటర్లు తగిన గుణపాఠం చెప్పారు.

ఏడుపు సీన్‌లు పండలేదు...

ఈ ఎన్నికల్లో పాలేరు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన కందాల ఉపేందర్‌రెడ్డి, మధిర నుంచి బరిలో ఉన్న లింగాల కమలరాజ్ ఏడుపు సీన్‌లను పండించి సానుభూతి పొందాలని ఎన్నికల ప్రచార సమయంలో ప్రయత్నించారు. కానీ ఈ ఇద్దరి వ్యూహం బెడిసికొట్టింది. ఏడ్చిన వాళ్లను మరింత ఏడ్పించేలా ఓటర్లు తీర్పునివ్వడం చర్చనీయాంశమైంది.

ఖమ్మం జిల్లాలో నియోజకవర్గాల వారీగా మెజార్టీలు...

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పది నియోజకవర్గాల్లో మెజార్టీలను పరిశీలిస్తే ఖమ్మం జిల్లా పాలేరు నుంచి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన సమీప ప్రత్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డిపై 56,650 ఓట్లతో విజయం సాధించారు. పొంగులేటికి 1,27,820 ఓట్లు రాగా కందాలకు 71,170 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. మొదటి నుంచి 21 రౌండ్లు, పోస్టల్ బ్యాలెట్‌తో సహా అన్నింటా పొంగులేటి ఆధిక్యత కనబరిచారు. ఈస్థానం నుంచి పోటీ చేసిన సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం 5,308 ఓట్లతో మూడోస్థానంలో నిలిచారు. ఖమ్మం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్‌పై 49,381 ఓట్ల మెజార్టీతో గెలిచారు. తుమ్మలకు 1,36,016 ఓట్లు రాగా పువ్వాడకు 86,635 ఓట్లు లభించాయి. వైరా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్‌నాయక్‌కు 92,397 ఓట్లు రాగా తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థికి 60,456 ఓట్లు లభించాయి. రాందాస్‌నాయక్ 31,941 ఓట్లతో విజయం సాధించారు. ఇక్కడ మూడో స్థానంలో ఉన్న సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం 4,401 ఓట్లు పొందారు. మధిర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్కకు 107625 ఓట్లు రాగా తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమలరాజ్ 72,929 ఓట్లు సాధించారు. భట్టి విక్రమార్క 34,696 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మూడో స్థానంలో సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ 6,554 ఓట్లు సాధించారు. సత్తుపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యపై 18,475 ఓట్లతో గెలుపొందారు. రాగమయికి 109449 ఓట్లు రాగా సండ్రకు 90,974 ఓట్లు వచ్చాయి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నియోజకవర్గాల వారీ మెజార్టీలు...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ హరిప్రియపై 55,718 ఓట్ల భారీ ఆధిక్యతతో గెలిచారు. కనకయ్యకు 106734 ఓట్లు రాగా హరిప్రియకు 51,016 ఓట్లు లభించాయి. పినపాక నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లుకు 90,510 ఓట్లు లభించగా తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావుకు 56,004 ఓట్లు లభించాయి. పాయం 34506 ఓట్లతో విజయం సాధించారు. కొత్తగూడెం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ బలపరిచిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు తన సమీప ప్రత్యర్థి ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకట్రావుపై 26,547 ఓట్లతో విజయం సాధించారు. కూనంనేనికి 80,336 ఓట్లు రాగా జలగానికి 53,789 ఓట్లు లభించాయి. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు 37,555 ఓట్లు మాత్రమే సాధించగలిగారు. అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణ తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావుపై 28,905 ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. జారెకు 74,993 ఓట్లు రాగా మెచ్చాకు 46,088 ఓట్లు మాత్రమే లభించాయి. భద్రాచలం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి పోడెం వీరయ్యపై 5,730 ఓట్లతో విజయం సాధించారు. వెంకట్రావుకు 53,252 ఓట్లు రాగా వీరయ్యకు 47,533 ఓట్లు లభించాయి. ఇక్కడ మూడో స్థానంలో ఉన్న సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్యకు 5,860 ఓట్లు వచ్చాయి. విజేతలు ఆయా నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నుంచి గెలుపు ధ్రువీకరణ పత్రాలను అందుకున్నారు. ఇరు జిల్లాల కలెక్టర్లు వీపీ గౌతమ్, ప్రియాంక అలా విజేతలకు అభినందనలు తెలిపారు.

గుజ్జు లక్ష్మీనారాయణ గుండెపోటుతో మృతి

నవతెలంగాణ-తల్లాడ



వైరా జెడ్పిటిసి సభ్యురాలు నంబూరు కనకదుర్గ భర్త గుజ్జు లక్ష్మీనారాయణ (65) గుండెపోటుతో తల్లాడలోని స్వగృహంలో ఆదివారం ఉదయం మృతి చెందారు. బీఆర్ఎస్ నాయకులు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

టీఎన్జీవో కార్యాలయం, ఫంక్షన్ హాల్ పై దాడి హేయమైన చర్య



నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మంలో టీఎన్జీవోస్ కార్యాలయం, ఫంక్షన్ హాల్ పై కొందరు అల్లరి మూకలు దాడి చేయడాన్ని ఖమ్మం టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్.నాగుల్ మీరా, కట్టా నవీన్, రఘునాథపాలేం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సాయి శిరిణ్మయి, శ్యామ్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఒక పార్టీ కి అనుకూలంగా ఉండే వ్యక్తులు.. ఫంక్షన్ హాల్‌లోకి చొరబడి దళితుడైన వాచ్ మెన్‌పై చేయి చేసుకుని దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు ఎప్పుడూ తటస్థంగానే ఉంటారని, మాకు రాజకీయ పార్టీలతో.. రాజకీయాలతో సంబంధం ఉండదనే విషయాన్ని గుర్తెరగాలని తెలిపారు. ఇలాంటి దాడుల వల్ల ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు గెలుపొందిన పార్టీలకు దూరమయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇకనైనా ఇలాంటి దాడులు, బెదిరింపులు మానుకోవాలని తెలిపారు.



చింతకానిలో భట్టికి 7,156 మెజారిటీ

బీఆర్ఎస్‌కు దారి చూపని దళిత బంధు

నవతెలంగాణ-చింతకాని

చింతకాని మండల ఓటర్లు భట్టి విక్రమార్కకే నాలుగోసారి జై కొట్టారు. 7,156 ఓట్ల భారీ మెజార్టీని కట్టబెట్టి చింతకాని కాంగ్రెస్‌కు కంచుకోట అని చాటి చెప్పారు. మండల వ్యాప్తంగా 41,057 మంది ఓటర్లు ఉండగా 37,351 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో భట్టి విక్రమార్కకు 20,897 మంది ఓటు వేయగా అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజుకు 13,741 ఓట్లు వేశారు. సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్‌కు 1,353 ఓట్లు రాగా నోటాకు 249 ఓట్లు వచ్చాయి. అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు ఎన్నికలకు రెండు రోజుల ముందు అధిష్టానం తనను మోసం చేసిందని కుటుంబ సభ్యులతో కలిసి రోదించినప్పటికీ మండలంలో దళిత బందు పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 10 లక్షలు ఇచ్చినప్పటికీ కెసిఆర్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలకు ప్రజలు పట్టం కట్టారు. భట్టి విక్రమార్కకు గత ఎన్నికల్లో సైతం మూడు వేల పైచిలుకు మెజారిటీ చింతకాని మండలం నుంచి ఈసారి రెట్టింపు కావడం గమనార్హం. మండల వ్యాప్తంగా బీఆర్ఎస్‌కు బొప్పారం గ్రామంలో 27, అనంతసాగర్ గ్రామంలో 83, రామకృష్ణాపురంలో 36 ఓట్లు మెజార్టీ మినహా ప్రతి గ్రామంలో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి జై కొట్టారు. భట్టి విక్రమార్క 7,156 ఓట్లు భారీ మెజారిటీతో గెలవడంతో కాంగ్రెస్ పార్టీ అభిమానులు మండల వ్యాప్తంగా సంబరాల్లో మునిగితేలారు.

ప్రజా వైద్యుడు తెల్లంకు పట్టం

- ఆరోవ రౌండ్ వరకు 827 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో పొదెం

- ఏడవ రౌండ్ నుండి గెలుపు దిశగా సత్తా చాటిన తెల్లం

- గెలుపు ఓటములపై ప్రభావం చూపిన సీపీఐ(ఎం)

నవతెలంగాణ-దుమ్ముగూడెం

భద్రాచలం పట్టణ ప్రజలు ప్రజా వైద్యుడు బీఆర్ఎస్ పార్టీ నుండి భద్రాచలం అసెంబ్లీ స్థానానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన తెల్లం వెంకట్రావుకు పట్టం కట్టారు. గతంలో ఎంపీగా, ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయాడనే సానుభూతి, ఆయన సేవా నిరతి ఆయనను గెలిపించిందనే చెప్పవచ్చు. బీఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచల పట్టణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు విస్మరించినప్పటికి ఆయన విజయం సాదించారు. అంటే తెల్లం విజయాన్ని ఆయన విజయంగానే చెప్పవచ్చు. తాజా మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ప్రతిపక్ష ఎమ్మెల్యేగా నిధులు తీసుకు రాక పోవడంలో పూర్తిగా విఫలం చెందడం వల్లనే ఆయన ఓటమి పాలు అయ్యారనే చెప్పవచ్చు. భద్రాచలం అసెంబ్లీ స్థానానికి గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు చెందిన సీపీఐ(ఎం) నుండి కారం పుల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ నుండి తెల్లం వెంకట్రావు, కాంగ్రెస్ నుండి పొదెం వీరయ్య, బీజేపీ నుండి కుంజా ధర్మారావులతో పాటు మరో 9 మంది ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేశారు. కాగా ప్రదాన పోటీ తెల్లం





వెంకట్రావు, పొదెం వీరయ్యల మధ్యే సాగింది. భద్రాచలం నియోకవర్గంలో మొత్తం 1 లక్షా 48 వేల 661 మంది ఓటర్లు ఉండగా వీరిలో 1 లక్షా 17 వేల 447 మంది 176 పోలింగ్ కేంద్రాల ద్వారా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీటిలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1164 ఓట్లు పోల్ అవ్వగా వీటిలో కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్యకు 864 ఓట్లు పోలయ్యాయి. నోటాకు 1634 మంది ఓటర్లు జై కొట్టారు. బీజేపీ అభ్యర్థి కుంజా ధర్మారావుకు 1906 ఓట్లు రాగా, ఇతర పార్టీలు స్వతంత్ర్య ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసిన వారికి మొత్తం 9 వేల 217 ఓట్లు పోలయ్యాయి.

ఉత్కంఠగా సాగిన కౌంటింగ్ పక్రియ

ఆదివారం పాల్వంచ పట్టణంలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల పక్రియ ఉత్కంఠగా సాగింది. వాజేడు మండలం నుండి ప్రారంభం అయిన ఎన్నికల ప్రక్రియ మొదటి రౌండ్‌లో 1 నుండి 14 పోలింగ్ బూత్‌లకు ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం అయింది. మొదటి రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్ది తెల్లం వెంకట్రావుపై 116 ఓట్ల అధిక్యంలో ఉన్నారు. రెండవ రౌండ్‌లో 399, 3 వ రౌండ్‌లో 218, 4 వ రౌండ్‌లో 58, 5వ రౌండ్‌లో 856, 6వ రౌండ్‌లో 827 ఓట్ల మెజార్టీ కనబరుస్తూ వచ్చాడు. ఏడవ రౌండ్ 85 పోలింగ్ బూత్ నుండి 98 వ పోలింగ్ బూత్‌కు వచ్చే సరికి తెల్లం స్వల్ప మెజార్టీ తో 306 ఓట్లతో ఆధిక్యంలో ఉన్నారు. 8 వ రౌండ్‌లో 2 వేల 853 ఓట్ల ఆధిక్యం, 9వ రౌండ్‌లో 3 వేల 740 ఓట్ల ఆధిక్యం, 10వ రౌండ్‌లో 5 వేల 155 ఓట్ల ఆధిక్యం, 11 వ రౌండ్‌లో 5 వేల 421 ఓట్ల ఆధిక్యం, 12 వ రౌండ్‌లో 6 వేల 277 ఓట్ల ఆధిక్యం, 13 వ రౌండ్‌లో 6 వేల 319 ఓట్ల ఆధిక్యంతో తన సమీప ప్రత్యర్ది పొదెం వీరయ్య పై గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

గెలుపు ఓటములపై ప్రభావ చూపిన సిపిఐ(ఎం)

తమ పదవులు ఉన్నా లేకున్నా ప్రజల వెంటే ఉంటూ వారి కోసమే పని చేస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన సిపిఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్ది కారం పుల్లయ్య అభ్యర్దులు గెలుపు ఓటముల పై ప్రభావం చూపారనే చెప్పవచ్చు.. అధికార ప్రతి పక్ష పార్టీల నుండి ఎమ్మెల్యే అభ్యర్దులుగా పోటీ చేసిన తెల్లం వెంకట్రావు, పొదెం వీరయ్యలు మద్యం, డబ్బులు పంపిణీ చేసినప్పటికి డివిజన్ ప్రజలు ఆదరించి 5 వేల 796 ఓట్లు వేసి ప్రజా పోరాటాలకు మద్దతు తెలిపారనే చెప్పవచ్చు.

నోటుకే జై కొట్టిన ఓటర్

- అతి విశ్వాసంతో భద్రాచలంలో ఓటమిపాలైన కాంగ్రెస్

- భద్రాచలం ఫలితాలలో సీపీఐ(ఎం) ప్రభావం

నవతెలంగాణ-భద్రాచలం

రామయ్య దర్శనానికి రాకపోయినా భద్రాచల అభివృద్ధికి నిధులు కేటాయించక పోయిన ఎన్నికల ప్రచారం కోసం భద్రాద్రి గడ్డపై అడుగు పెట్టకపోయినా విచ్చల విడిగా పంచిన నోటు ప్రభావం ఓటుపై తీవ్రంగా పడింది. ఫలితంగా ఉమ్మడి జిల్లాలోనే భద్రాచలం నియోజకవర్గ విభిన్న ఫలితానికి కేంద్రంగా నిలిచింది. ఉమ్మడి జిల్లాలోనే ప్రభుత్వంపై వ్యతిరేకత తీవ్రస్థాయిలో కొట్టొచ్చినట్టు కనిపించిన భద్రాచలం నియోజకవర్గం అతి స్వల్ప మెజార్టీతో 5755 ఓట్లతో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య పై బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలుపొందారు. అధికార బీఆర్ఎస్ పార్టీపై ఉన్న వ్యతిరేకతను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోటంలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వైఫల్యం చెందటంతో పాటు అతి విశ్వాసంతో ఎన్నికల బరిలో నిలిచి ఓటమిపాలైంది. బూతు స్థాయిలో పోల్ మేనేజ్మెంట్ చేయడంలో ఆ పార్టీ క్షేత్రస్థాయి కార్యకర్తలు అతివిశ్వాసాన్ని ప్రదర్శించి ఓటమిని మూటకట్టుకున్నారని తెలుస్తుంది. దళిత బంధు పథకంలో వచ్చిన అవినీతి ఆరోపణలతో పాటు భద్రాచలం అభివృద్ధి నిధులు సాధించడంలో వైఫల్యం సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యం ఫలితంగా భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీ ఓటేమిపాలిందని తెలుస్తుంది. అన్నిటికంటే ప్రధానంగా ఎన్నికల ముందు సీపీఐ(ఎం)తో పొత్తు పెట్టుకుంటామని నాంచి చివరి క్షణంలో సీపీఐ(ఎం) పార్టీని విడిచి పెట్టడం కూడా భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ఓటమికి కారణంగా తెలుస్తుంది. భద్రాచలం టీఆర్ఎస్‌కే వచ్చిన మెజార్టీ సీపీఐ(ఎం) పార్టీకి పోలైన ఓట్ల సర్వే చూస్తే సిపిఎం కాంగ్రెస్ కూటమిగా ఎన్నికల దిగి ఉంటే ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ ఓటమిపాలయ్యేదని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ ఎన్నికలలో భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేసి ఓటరును ప్రభావితం చేశారన్న విషయం బహిరంగంగా తెలిసిందే. ఏదేమనప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచినప్పటికీ భద్రాచలం నియోజకవర్గంలో మాత్రం ఆ పార్టీ కార్యకర్తల అతి విశ్వాసంతో పాటు సీపీఐ(ఎం)ని కలుపుకోపోవటంతోనే ఓటమిపాలయ్యారని స్పష్టమవుతుంది.

కోరం కనయ్య, హరిప్రియ... ఇద్దరూ ఇద్దరే

- ఇల్లందు నుండి బీఆర్ఎస్‌కు నో ఛాన్స్

- పార్టీలు మారినా కాంగ్రెస్ నుండే గెలుపు

- మూడవ స్థానంలో బీజేపీ,

- నాల్గో స్థానంలో సీపీఐ(ఎం)

- 16 మంది ఇండిపెండెట్లు పోటీ డిపాజిట్ గల్లంతు

నవతెలంగాణ-ఇల్లందు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొలిసారి 2014 అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పటి నుండి ఇప్పటివరకు నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ టికెట్‌పై పోటీ చేసినవారు గెలుపొందలేదు. ఇల్లందు నుండి బీఆర్ఎస్‌కు నో ఛాన్స్ అంటున్నారు ప్రజలు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి సిట్టింగ్ ఎంఎల్ఏగా ఉన్న ఊకె అబ్బయ్య బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆనయన 20,807 ఓట్లు పొంది మూడవ స్థానంలో నిలిచారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కోరం కనయ్యకు 44,433 ఓట్లుతో నాటి టిడిపి అభ్యర్థి హరిప్రియపై విజయం సాధించారు. టీడిపి అభ్యర్థిగా పోటీ చేసిన హరిప్రియకు 33,147 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన కోరం కనయ్య అభివృద్ధికోసమని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018 అసెంబ్లి ఎన్నికల్లో బీఆర్స్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కోరం కనయ్య స్వల్ప మెజారిటీతో ఓడిపోయారు. నాడు కోరం కనయ్యకు 67,352ఓట్లు వచ్చాయి. టీడిపిలో ఉన్న హరిప్రియ కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేసి 70,259తో బీఆర్ఎస్





అభ్యర్థి కోరం కనయ్యపై స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు. అభివృద్ధి కోసమని హరిప్రియ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2023 ఎన్నికల్లో మళ్ళీ పునరావృతమైంది. బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన హరిప్రియ ఓడిపోయారు. కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేసిన కోరం కనయ్య 55,718 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. కోరం కనయ్య, హరిప్రియ ఇద్దరూ ఇద్దరే. ఇద్దరూ అభివృద్ధి కోసం పార్టీ మార్చినవారే. పార్టీలు మారినా కాంగ్రెస్ నుండి మాత్రమే గెలుపొందుతూ వచ్చారు. బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసినవారికి ప్రజలు గెలిచే ఛాన్స్ ఇవ్వడంలేదు.

16 మంది ఇండిపెండెంట్లు పోటీ డిపాజిట్ గల్లంతు

అసెంబ్లీ ఎన్నికల్లో నియోజవకర్గం నుండి కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ(ఎం), బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలతోపాటుగా 16 మంది ఇండిపెండెంట్లు పోటీ చేశారు. మొత్తం ఓటర్లు 2,19,569 కాగా పోలైన ఓట్లు 1,76,840. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనయ్యకే 1,06,734 పొంది విజయం సాధించగా రెండవ స్థానంలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియకు 51,016 ఓట్లు వచ్చాయి. మూడవ స్థానంలో బీజేపి అభ్యర్థి రవీంద్రనాయక్ 2,519, నాల్గవ స్దానంలో సిపిఎం అభ్యర్థి దుగ్గి కృష్ణకు 2,120, ఐదవ స్థానంలో న్యూడెమోక్రసీ రెండు పార్టీల అభ్యర్థి మోకాళ్ళ కృష్ణకు 1,695 లభించాయి. నోటాకు 1400 ఓట్లు పడ్డాయి. ప్రజాపంథా పార్టీ మద్దతుతో పోటీ చేసిన మాజి ఎంఎల్ఏ గుమ్మడి నర్సయ్య కూతురు ఇండింపెండెంట్‌గా పోటీ చేయగా ఆమెకు 1,382 ఓట్లు లభించాయి. బీఎస్‌పి అభ్యర్థి బాదావత్ ప్రతాప్‌కు 1149 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేసిన చీమల వెంకటేశ్వర్లు 1,078, గోండ్వానా దండకారుణ్య పార్టీ అభ్యర్థి కోడి నాగరాజుకు 425, ఆదాబ్ పార్టీ అభ్యర్థి రిటైర్డ్ సిఐ జార బిక్షంకు 342, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి వాసం రామకృష్ణ 196, ముక్తి రాజు 379, గుగులోత్ భద్రు335, ఆర్ఎం విజయచందర్ 308, ప్రసాద్ లకావత్ 173, బహుజన ముక్తి పార్టీ అభ్యర్థి రమణాల లక్ష్మయ్య 145,గుగులోత్ సాయికుమార్ 729, పోలెబోయిన రవి 1,212, మూతి ముత్తమ్మ 819, మెస్సు ఉషారాణి 648 ఓట్లు వచ్చాయి. బీజేపి,సిపిఎంతో సహా 16 మంది ఇండిపెండెంట్ల డిపాజిట్ దక్కలేదు.

బీఆర్ఎస్‌కు సెంటిమెంట్ సీటు ఒక్కటే

- ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థులు

- కొత్తగూడెం నుండి సీపీఐ విజయం

నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మరోసారి తెలంగాణ సెంటిమెంట్ కనిపించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014 అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా జలగం వెంకటరావు ఒక్కరే గెలుపొందారు. మిగతా నియోజకవర్గంలో కాంగ్రెస్, ఇతర అభ్యర్థులు గెలిచిన విషయం తెలిసిందే. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్, టిడిపి అభ్యర్థులు గెలుపొందగా ఖమ్మం అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసిన అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ఒక్కరే టీఆర్ఎస్ అభ్యర్థిగా ఒక్కరే గెలవడం జరిగింది. మరోసారి 2023 సాధారణ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాచలం టిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావు ఒక్కరే గెలుపొందారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో మూడు కాంగ్రెస్, సిపిఐ ఒకటి, బిఆర్ఎస్ ఒక సీటును కైవసం చేసుకుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తెలంగాణ సెంటిమెంట్‌తో బీఆర్ఎస్ అభ్యర్థి భద్రాచలం నుండి ఒకరు మాత్రమే గెలవడం విశేషం.

ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు... ఇద్దరు కొత్త ముఖాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఐదు నియోజకవర్గాల్లో ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు గెలుపొందారు. 2014 ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గ నుండి పోటీ చేసి గెలిచిన కోరం కనకయ్య 2018లో ఓడి పోయారు. 2023 మరోసారి ఇల్లందునియోజక వర్గం నుండి కోరం కనకయ్య పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. కొత్తగూడెం నియోజకవర్గంలో 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలిచిన కూనంనేని సాంబశివరావు 2014 ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో కూనంనేని గెలిచారు. పినపాక నుండి పోటీ చేసినపాయం వెంకటేశ్వర్లు గతంలో ఎమ్మెల్యేగా పనిచేశారు. అనంతరం ఓడిపోయారు. ఈసారి జరిగిన ఎన్నికల్లో గెలిచారు. మిగతా రెండు నియోజకవర్గాలైన భద్రాచలంలో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావు, అశ్వారావుపేటలో కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణలు ఇద్దరూ కొత్త ముఖాలే అసెంబ్లీకి వెళ్తున్నారు.

తెలంగాణ ఇచ్చింది... తెచ్చింది కాంగ్రెస్

నాలుగు కోట్ల ప్రజలు సరైన తీర్పు ఇచ్చారు

నవతెలంగాణ-చర్ల

సుపరి పాలన కోసం తెలంగాణ ఇచ్చింది తెలంగాణను తెచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ అని విశ్వసించిన తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలు తమ తమ ఓటుతోని చక్కని తీర్పునిచ్చారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపు దుర్గాప్రసాద్, చీమలమర్రి మురళీకృష్ణ అన్నారు. నవంబర్ 30న జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఆదివారం రావడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయ సంబరాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాస్టిక పరిపాలనకు చర్మ గీతం ప్రజలు పాడారని వారు సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అతి త్వరగా ప్రజల వద్దకు తీసుకువచ్చి ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేయనున్నట్లు వారు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని అడ్డదారులు తొక్కిన విపరీతంగా డబ్బు ఖర్చుపెట్టిన ప్రజలు ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ ను రాష్ట్రంలో 119 అసెంబ్లీ స్థానాలకు గాను 64 అసెంబ్లీ స్థానాలను అత్యధిక మెజార్టీతో గెలిపించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



మధిరలో నాలుగోసారి విజయం సాధించిన భట్టి

నవతెలంగాణ-బోనకల్

మధిర నియోజకవర్గం నుంచి మల్లు భట్టి విక్రమార్క వరుసగా నాలుగోసారి విజయ దుంధుబి మోగించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2,21,326 ఓట్లకుగాను 1,94,386 ఓట్లు పోలయ్యాయి. మల్లు భట్టి విక్రమార్కకు 1,07,817 ఓట్లు రాగా లింగాల కమల్ రాజుకు 73,038 వచ్చాయి. లింగాల కమల్ రాజుపై మల్లు భట్టి విక్రమార్క 35,190 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్‌కు 6,520 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థి బొమ్మెర రామమూర్తికి 365 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థికి 1998 ఓట్లు వచ్చాయి. నోటాకు 1,448 ఓట్లు వచ్చాయి. ఈ నియోజకవర్గానికి 19 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరిగింది. ఐదు మండలాలలోను మొదటి రౌండ్ నుంచి మల్లు భట్టి విక్రమార్క ఆధిక్యత చాటుకుంటూ వచ్చారు. మొట్టమొదటగా ముదిగొండ మండలం నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఈ మండలంలో మల్లు భట్టి విక్రమార్కకు 8,210 ఓట్ల మెజారిటీ లభించింది. చింతకాని మండలంలో 7,077 ఓట్లు మెజారిటీ రాగా, బోనకల్ మండలంలో 3,380 ఓట్లు మెజారిటీ సాధించారు. కాగా మధిర మండలంలో 9,347 ఓట్లు మెజారిటీ రాగా ఎర్రుపాలెం మండలంలో 6,524 ఓట్లు మెజారిటీని సాధించారు. మొత్తంగా 35,190 ఓట్ల మెజారిటీ సాధించారు. మల్లు భట్టి విక్రమార్క నాలుగోసారి విజయం సాధించటంతో మధిర నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహిస్తూ విజయోత్సవాలు నిర్వహించారు. బోనకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ స్వీట్లు పంచిపెట్టారు.

సత్తుపల్లిలో కాంగ్రెస్ ఘన విజయం

- బీఆర్ఎస్ అభ్యర్థి సండ్రపై 19,463 ఓట్ల ఆధిక్యతతో డాక్టర్ మట్టా రాగమయి గెలుపు
- మట్టా గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల సంబురం
- భావోద్వేగంతో కంటతడి పెట్టిన డాక్టర్ దయానంద్
- గెలిచామంటూ భర్త దయానంద్‌ను నవ్వించిన రాగమయి



నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయం సాధించారు. ఈమె బీఆర్ఎస్ అభ్యర్థి హ్యాట్రిక్ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యపై 19,463 ఓట్ల ఆధిక్యత సాధించి విజయాన్ని కైవశం చేసుకున్నారు. సత్తుపల్లి అసెంబ్లీకి ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించి ఎన్నికల అధికారులు 21 రౌండ్లుగా నియోజకవర్గాన్ని విభజించారు. మొదటి రౌండులో 203 ఓట్ల ఆధిక్యత సాధించిన సండ్ర వెంకటవీరయ్య ఆ తరువాత జరిగిన 20 రౌండ్లలోనూ భారీ ఓట్ల తేడాతో వెనుకబడి పోయారు. 2వ రౌండు నుంచి కొనసాగిన డాక్టర్ మట్టా రాగమయి ఆధిక్యత 21వ రౌండ్ వరకు కొనసాగించి విజయం సాధించారు.


డాక్టర్ మట్టా గెలుపుతో అంబరాన్నంటిన సంబురం

సత్తుపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించడం పట్ల ఆ పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లి విరిసింది. సత్తుపల్లి పట్టణంలోని అన్ని వార్డుల్లో ఆ పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చారు. రంగులు పులుముకున్నారు. మిఠాయిలు పంచారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలారు.

భావోద్వేగంతో కంటతడి పెట్టిన డాక్టర్ దయానంద్

2014 నుంచి వరుసగా పోటీ చేసుకుంటూ వస్తున్న డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఈ ఎన్నికల్లో ఆయన భార్య డాక్టర్ రాగమయిని కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలోకి దింపారు. ఎందుకంటే ఎన్నికలకు కొద్దినెలల ముందు ఆయనకు ఉన్న ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాన్ని కలెక్టర్ వీపీ గౌతమ్ రద్దు చేయడంతో డాక్టర్ పట్టుదలతో భార్యను రంగంలోకి దింపి విజయం సాధించారు. 2014లో వైఎస్సార్‌సీపీ నుంచి పోటీచేసిన దయానంద్ 2వేల పైచిలుకు ఓట్ల తేడాతో టీడీపీ అభ్యర్థిగా పోటీచేసిన సండ్ర వెంకటవీరయ్యపై ఓడిపోయారు. ఆ తరువాత దయానంద్ విజయకుమార్ పొంగులేటితో పాటు బీఆర్ఎస్‌లో చేరారు. 2018లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ సీటు కేటాయిస్తుందని ఆశపడిన దయానంద్‌కు కేసీఆర్ హ్యాండిచ్చారు. పిడమర్తి రవిని పోటీకి దింపగా టీడీపీ నుంచి పోటీ చేసిన సండ్ర పిడమర్తిని సైతం 19వేల పైచిలుకు ఆధిక్యతతో సండ్ర విజయం సాధించారు. ఆ తరువాత జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో సండ్ర టీడీపీని వీడి బీఆర్ఎస్ తీర్థం తీసుకున్నారు. ఈసారి బీఆర్ఎస్ తరపున పోటీకి దిగిన సండ్ర కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రాగమయి చేతిలో ఓడిపోయారు.

రౌండ్	కాంగ్రెస్	బీఆర్ఎస్	సీపీఐ(ఎం)	రౌండ్	కాంగ్రెస్	బీఆర్ఎస్	సీపీఐ(ఎం)	రౌండ్	కాంగ్రెస్	బీఆర్ఎస్	సీపీఐ(ఎం)
01	4727	4930	120	02	4999	3757	56	03	5143	4740	106
04	4419	4004	200	05	5507	5203	127	06	5679	4486	72
07	5432	4245	22	08	4887	4333	24	09	5488	4332	47
10	4823	4384	23	11	6376	5498	31	12	4902	4240	59
13	5492	4634	48	14	5360	3861	37	15	5707	3558	17
16	5177	4448	46	17	4906	4175	34	18	5919	4359	28
19	4221	3709	59	20	5904	3800	38	21	4383	4278	16



పువ్వాడ అజయ్ కంటతడి



మునువరాలితో పొంగులేటి ఆనందహేల



నిరీక్షణ ఫలించన వేళ....మట్టా దంపతుల ఆనందబాష్పాలు



మాతృమూర్తితో పొంగులేటి



తుమ్మలకు హారతులు ఇచ్చి స్వాగతం



కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోతున్న సండ్ర, కందాళ





కుటుంబసభ్యులతో పొంగులేటి



వైరాలో కాంగ్రెస్ ఘన విజయం

నియోజకవర్గం : వైరా
మొత్తం ఓట్లు : 1,93,069
పోలైన ఓట్లు : 169457
గెలిచిన అభ్యర్థికి వచ్చిన ఓట్లు : 93913
(మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్)
ప్రత్యర్థి పార్టీకి వచ్చిన ఓట్లు ఓట్లు : 60863
(బానోత్ మదన్‌లాల్, బీఆర్ఎస్)
మెజారిటీ : 33,050
సీపీఐ(ఎం) : 4439
నోట : 1223

c m y k

కొత్తగూడెంలో కూనంనేని జయకేతనం

- 26214 ఓట్ల మెజార్టీతో జలగంపై గెలుపు
- మొదటి రౌండ్ నుంచి ఆధిక్యత కొనసాగింపు
- అహంకారపూరిత పాలనకు చరమగీతం
- సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-పాల్వంచ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏకైక జనరల్ సీటు నియోజకవర్గమైన కొత్తగూడెంలో మిత్ర పక్షాల బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు ఘన విజయం సాధించారు. ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకటరావు పై 26,214 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అధికార పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఆదివారం పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల ఓట్ల లెక్కింపు భారీ బందోబస్తు నడుమ జరిగింది. ఉదయం 8 గంటలకు బ్యాలెట్ ఓట్లతో ప్రారంభమైన ఓట్ల లెక్కింపు సాయంత్రం నాలుగున్నర గంటల వరకు కొనసాగింది. ఫలితాలను ప్రకటించడంలో అధికారులు కొంత జాప్యం చేశారు. కూనంనేని సాంబశివరావుకు 79,155 ఓట్లు రాగా, జలగం వెంకట్రావుకు 52971, వెంకటేశ్వరరావుకు 37,226 ఓట్లు పోలయ్యాయి. సాంబశివరావుకు మొదటి రౌండ్ నుంచి ప్రతి రౌండ్ లోను 19 రౌండ్ వరకు ఆధిపత్యంలోనే కొనసాగారు. ఓట్ల లెక్కింపును జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక లెక్కింపు పర్యవేక్షకులు కమల్ కిషోర్ పర్యవేక్షించారు. ఓట్ల లెక్కింపు 14 టేబుల్ ద్వారా 19 రౌండ్లలో లెక్కింపు జరిగింది. కొత్తగూడెం నియోజకవర్గంలో మొత్తం 243846 ఓట్లు ఉండగా 186347 ఓట్లు పోలయ్యాయి. 76.56% పోలింగ్ జరిగింది.

19 రౌండ్ల లెక్కింపు పూర్తి
సీపీఐ 26,214 ఓట్లతో
మెజారిటీతో భారీ విజయం

1వ రౌండ్‌లో 2,852.
2వ రౌండ్‌లో 6,392
3వ రౌండ్‌లో 9,200
4వ రౌండ్‌లో 13,563
5వ రౌండ్‌లో 16,449
6వ రౌండ్‌లో 19,433
7వ రౌండ్‌లో 21,408
8వ రౌండ్‌లో 22,169.
9వ రౌండ్‌లో 23,224
10వ రౌండ్‌లో 23,089
11వ రౌండ్‌లో 22,529
12వ రౌండ్‌లో 22,498
13వ రౌండ్‌లో 21,981.
14వ రౌండ్‌లో 21,859
15వ రౌండ్‌లో 22,125
16వ రౌండ్‌లో 22,204
17వ రౌండ్‌లో 23, 768
18వ రౌండ్‌లో 26090
19వ రౌండ్‌లో 26,214

నియంత పాలనకు ప్రజలు బుద్ధి చెప్పారు

మిత్రపక్షాల నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు

కూనంనేని సాంబశివరావు

తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలనకు ఓటు ద్వారా ప్రజలు బుద్ధి చెప్పారని కొత్తగూడెం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ బలపరిచిన మిత్రపక్షాలు సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు చెప్పారు. ఎన్నికల ఫలితాల్లో గెలిచిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉద్యమ పార్టీ పేరుతో అధికారులకు వచ్చిన కేసీఆర్ 10 సంవత్సరాలుగా ఉద్యమాలను పంచి వేస్తూ నియంత పాలన కొనసాగించాలని అన్నారు. అంతిమ విజయం ప్రజాస్వామ్యం లేని తెలంగాణ ప్రజలు దేనినైనా క్షమిస్తారు కానీ అణచివేత ధోరణిని క్షమించరని అన్నారు. అందుకు నిదర్శనం శాసనసభ ఎన్నికల ఫలితాలే నిరూపించేయని చెప్పారు. తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. మిత్రపక్షాల నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అశ్వారావుపేట హస్తగతం...

- జారే ఆదినారాయణ ఘన విజయం
- ప్రజాభీష్టం మేరకే పరిపాలన
- ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యం
- నా విజయం ప్రజలకే అంకితం
- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



నవతెలంగాణ-అశ్వారావుపేట

అశ్వారావుపేట ఓటర్లు మళ్ళీ కాంగ్రెస్ కే చేయూతను ఇచ్చారు. నియోజక వర్గం ఏర్పాటు అయిన నాటి నుండి ఈ నియోజక వర్గంలో ఎవరు విజయం సాధించినా హస్తం బలంతోనే అని ఈ నియోజక వర్గం ఓటర్లు మరొక్క సారి నిరూపించారు. సాధారణ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి గతనెల 30న పోలింగ్ జరగగా ఆదివారం పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణ ఘన విజయం సాధించారు. 14 రౌండ్‌లలో ప్రతీ రౌండ్ లోనూ ఆధిక్యం కనబరిచిన జారే ఆదినారాయణ 74,993 ఓట్లు సాధించారు. తన సమీప ప్రత్యర్థి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు 46,188 ఓట్లు వచ్చాయి. దీంతో మెచ్చా పై 28,805 ఓట్ల ఆధిక్యంతో జారే ఘన విజయం సాధించారు. అంతే గాకుండా ఈ కౌంటింగ్ రాష్ట్రంలోనే తొలి విజయం సాధించిన స్థానంగా రికార్డ్ పొందాడు. గతంలో ఈ నియోజక వర్గంలో ఎవరూ సాధించని ఘన ఆధిక్యం సాధించారు. 2009లో ప్రథమ ఎమ్మెల్యేగా విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి మిత్ర సేన 46,187 ఓట్లు సాధించి సమీప ప్రత్యర్థి సీపీఐ(ఎం) అభ్యర్థి పాయం వెంకయ్య పై 5,111 ఓట్లు మాత్రమే ఆధిక్యత సాధించారు. 2014లో రెండో ఎమ్మెల్యే గా వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థిగా తాటి వెంకటేశ్వర్లు 49,546 ఓట్లు సాధించి తన సమీప తెదేపా ప్రత్యర్థి మెచ్చా నాగేశ్వరరావు పై 930 ఓట్లు మాత్రమే ఆధిక్యం కనబరిచారు. 2018లో మూడో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ బలపరిచిన టీడీపీ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు 61,124 ఓట్లు పొంది తన సమీప తెరాస ప్రత్యర్థి తాటి వెంకటేశ్వర్లు పై 13,117 ఓట్లు ఆధిక్యంతో విజయం సాధించారు.

ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యం :

విజయం సాధించాక మొదటిగా లెక్కింపు కేంద్రంలోనే విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తాను అని, వారి అభీష్టం మేరకు పరిపాలన చేస్తానని హామీ ఇచ్చారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడతానని అన్నారు. కాంగ్రెస్ అమలు చేయనున్న ఆరు గ్యారంటీ లను అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా కృషి చేస్తానని అన్నారు. ఈ నా విజయాన్ని నియోజక ప్రజలకే అంకితం చేస్తున్నాను ప్రకటించారు. అనంతరం రిటర్నింగ్ అధికారి, అదన పు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు, ఏఆర్ఓ, తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్ చేతులు మీదుగా విజయం సాధించిన ధృవీకరణ పత్రం అందుకున్నారు. ఈయన వెంట జూపల్లి రమేష్, మలి రెడ్డి పూర్ణ చంద్రారెడ్డి ఉన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం విజయం

- ఎన్నికల కౌంటింగ్ మధ్యలో వెళ్లి పోయిన పొదెం
- విలక్షణ తీర్పుగా అభివర్ణిస్తున్న భద్రాచలం ప్రజలు

నవతెలంగాణ-దుమ్ముగూడెం



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉత్కంఠగా కొనసాగిన అసెంబ్లీ ఎన్నికల పోరులో భద్రాచలం అసెంబ్లీ స్థానం నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వెంకట్రావు గెలుపొందడంతో బీఆర్ఎస్ పార్టీ ఒక స్థానంతోనే సరిపెట్టు కోవలసి వచ్చింది. ఆదివారం పాల్వంచ పట్టణంలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉత్కంఠగా కొనసాగిన ఓట్ల లెక్కింపులో వెంకట్రావు తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య పై గెలుపొందారు. వెంకట్రావు అసెంబ్లీ ఎన్నికలకు ముందు జూలై రెండవ తేదీన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ జాతీయ నేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. భద్రాచలం అసెంబ్లీ సీటు ఆశించి కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంకట్రావు టికెట్ వచ్చే అవకాశం లేకపో వడంతో తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే టికెట్ దక్కించుకున్నారు. 2018లో బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు.

కౌంటింగ్ మధ్యలోనే వెళ్లిపోయిన పొదెం వీరయ్య

భద్రాచలం అసెంబ్లీ స్థానానికి గత నెల 30వ తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్యనే పోటీ నెలకొంది. నువ్వా నేనా అనే సాగిన ఉత్కంఠ పోరులో వాజేడు మండలం నుండి 14 రౌండ్లతో ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆరవ రౌండ్‌లో చర్ల మండలం ముగుస్తున్న సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య తెల్లం వెంకట్రావు పై 827 ఓట్ల మెజార్టీ మాత్రమే ఉండడంతో తన ఓటమిని అంగీకరించకొని కౌంటింగ్ కేంద్రం నుండి వెళ్లిపోయారు.

విలక్షణ తీర్పుగా అభివర్ణిస్తున్న భద్రాచలం ప్రజలు

రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకునే పార్టీకి చెందిన భద్రాచలం అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు భద్రాచలంలో గెలవకపోవడంపై పట్టణవాసులతో పాటు డివిజన్ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల తీర్పును విలక్షణ తీర్పుగా చెప్పుకుంటున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 2014 నుండి మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు మాత్రమే దక్కించుకోవడం ఆనవాయితీ కొనసాగుతోంది.

ఇల్లందు చరిత్రలో రికార్డు

- ఊహించని భారీ మెజారిటీ
- కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనయ్య 55 వేల 718 ఓట్లతో ఘనం విజయం
- మూడవ సారి ముచ్చటగా కాంగ్రెస్ పాగ
- ప్రజా విజయం, ప్రజలకు కృతజ్ఞతలు : కోరం కనకయ్య
- బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియకు 51,016

నవతెలంగాణ-ఇల్లందు



అసెంబ్లీ ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గం నుండి పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య లక్షా 6వేల 734ఓట్లు సాధించి ఊహించని విజయం పొందారు. ఇల్లందు చరిత్రలో రికార్డు సృష్టించారు. పోలైన ఓట్లు లక్షా 74 వేల 904. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్యకు లక్షా 6వేల 734 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియకు 51,016 లభించాయి. హరిప్రియపై కోరం కనయ్య 55వేల 718 ఓట్ల మెజారిటీ సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ, హరిసింగ్‌లపై ఉన్న వ్యతిరేకత కలిసి వచ్చింది. దీనికితోడు రాష్ట్రంలో వీచిన కాంగ్రెస్ గాలి ఇల్లందులో సునామిని సృష్టించింది. ఇది ఇల్లందు చరిత్రలో రికార్డు బ్రేక్. భారీ మెజారిటీనిచ్చింది. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా కోరం కనయ్య గెలుపొందారు. 2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా హరిప్రియ గెలుపొందారు. ప్రస్తుతం 2023 ఎన్నికల్లో కోరం కనయ్య తిరిగి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. రెండు విడతలు పార్టీలు మారినప్పటికి ప్రజలు ముచ్చటగా మూడోసారి నియోజకవర్గంలో కాంగ్రెస్‌నే గెలిపించారు. 2014 నుండి 2023 వరకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసినవారు పరాజయం పొందారు.

ప్రజలకు, అధిష్టానానికి కృతజ్ఞతలు : కోరం కనకయ్య

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఊహించని మెజారిటీతో గెలిచిన కోరం కనకయ్య విలేకర్లతో మాట్లాడారు. గెలిపించినందుకు ప్రజలకు అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఇది ప్రజా విజయమన్నారు. ఎంఎల్ఏ అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించి గెలిపించిన పొంగులేటి శ్రీనివాస రెడ్డికి, ఏఐసిసి నేతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అధిష్టానం ప్రకటించిన 6 హామీలను అమలు చేస్తామన్నారు. ఇల్లందు అభివృద్ధికి పాటుపడతానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని అన్నారు.

హస్తం దే హవా....

- ఆది నుంచి కాంగ్రెస్ ఆధిక్యత....
- మూడవసారి చట్ట సభలకు ఎన్నికైన పాయం

నవతెలంగాణ-మణుగూరు



2023 జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ ఆది నుంచి కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు ఆధిక్యతను కొనసాగించారు. మొదటి రౌండ్ కాంగ్రెస్ అభ్యర్థి 6,338 ఓట్లు లభించాయి. బీఆర్ఎస్ అభ్యర్థి 3,142 సాధించారు. మొదటి రౌండ్‌లో పాయం వెంకటేశ్వర్లు 3,256 ఆధిక్యతలో ఉన్నారు. రెండో రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి 5,0915 సాధించారు. సమీప కాంగ్రెస్ అభ్యర్థి పాయం ఒక వెయ్యి 2,059 సాధించారు. పాయం 6244 ఆధిత్యంలో ఉన్నారు. మూడవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి 18,422 సమీప బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు 9,774 కాంగ్రెస్ అభ్యర్థి 8,648 ఆదిత్యంలో ఉన్నారు. నాలుగో రౌండు పూర్తి అయ్యేసరికి పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి 22 ,538, బీఆర్ఎస్ అభ్యర్థి 12,964 లభించాయి. ఆధిక్యత 9574లో ఉన్నారు. ఐదవ రౌండ్ కాంగ్రెస్ అభ్యర్థి 26, 845, బీఆర్ఎస్ అభ్యర్థి 16,703 లభించాయి. కాంగ్రెస్ 10,142 ఆదిక్యతలో ఉంది. ఏడోవ రౌండ్‌కి కాంగ్రెస్ 37,085 ఓట్లు లభించాయి. సమీప అభ్యర్థి టిఆర్ఎస్ 22,773 ఓట్లు వచ్చాయి కాంగ్రెస్ ఆధిక్యత 14,312 ఎనిమిదవ రౌండ్ కాంగ్రెస్ 41, 786 బిఆర్ఎస్ 25,143 ఆధిక్యత 19,537 ముందంజలో ఉన్నారు పదవ రౌండ్ పూర్తయ్యా నాటికి కాంగ్రెస్ 52, 119 సమీప టిఆర్ఎస్ 30181 వచ్చాయి 21 ,938 ఆధిక్యత లో ఉన్నారు 11వ రౌండ్ కాంగ్రెస్ అభ్యర్థి 57, 745 సమీప అభ్యర్థి బీఆర్ఎస్ పార్టీకి 34,297 లభించాయి. 23,448 ఆధిక్యత సాధించారు. 12వ రౌండ్ ముగిసిన నాటికి కాంగ్రెస్ అభ్యర్థి పాయం 62435 ఓట్లు లభించాయి. సమీప అభ్యర్థి రేగా కాంతారావుకు 37178 వచ్చాయి. ఆధిక్యత 25257, కాంగ్రెస్ అభ్యర్థికి లభించాయి. 13వ రౌండ్ పూర్తయ్యా నాటికి 67884 పాయం 40357 ఓట్లు రేగాకు లభించాయి. 27,527 ఓట్లు కాంగ్రెస్‌కు ఆధిక్యత లభించాయి. 14వ రౌండ్ పూర్తయ్యే సరికి కాంగ్రెస్ పార్టీకి 72,999 ఓట్లు లభించాయి. సమీప బీఆర్ఎస్ పార్టీకి 44069 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ పార్టీకి అధికంగా 28,937 ఓట్లు లభించాయి. 15వ రౌండ్ పూర్తయినాటికి కాంగ్రెస్ పార్టీకి 76449 ఓట్లు లభించాయి. సమీప అభ్యర్థి 46,654 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ పార్టీకి 29795 ఓట్లు ఆధిక్యతలో ఉన్నారు. 16వ రౌండ్ పూర్తయినాటికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయంకు 82265 ఓట్లు లభించాయి. సమీప బీఆర్ఎస్ అభ్యర్థి 50843 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ పార్టీ 31,442 ఆధిక్యతలు ఉన్నది. 17 రౌండ్ పూర్తయినాటికి కాంగ్రెస్ అభ్యర్థి వెంకటేశ్వర్లు 88620 ఓట్లు లభించాయి. సమీప అభ్యర్థి రేగా కాంతారావు 54903 ఓట్లు వచ్చాయి. 33717 ఆధిత్య లభించింది. చివరి 18వ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పాయం 89,893 సమీప అభ్యర్థి రేగా కాంతారావు 55764 లభించాయి. 34129 ఆధిక్యత లభించింది. కాంగ్రెస్ పార్టీకి 213 పోస్టల్ బ్యాలెట్ లభించాయి.

c m y k

నవతెలంగాణ 6
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | డిసెంబర్ 04-2023 | www.navatelangana.com

ఎవరైనా ఒక్కసారే...

- తీరు మారలేదు...జారే ఓడలేదు

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి



రాజకీయ రసవత్తరంలో అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రజలు మాత్రం అదే తీర్పు ఇచ్చారు. ఎవరైనా ఒక్కసారే గెలిపించేది అనే నాదానికి పట్టం కట్టారు. గతంలో ఇచ్చిన తీర్పును ఇచ్చి 5 సంవత్సరాలకు ఒకసారి పార్టీ మారుస్తూ గత సాధారణ ఎన్నికల్లో మెచ్చా నాగేశ్వరావు గెలవగా ఈ సారి మార్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన జారే అదినరాయణ 28606 ఓట్లు అత్యధిక మెజారిటీతో నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఊహించని విధంగా మెజార్టీ ఇవ్వడంతో గ్రామాల్లో కార్యకర్తలు ఎంతో ఆనందంగా బానసంచాలు కాల్చుకొని స్వీట్లు పంపిణీ చేసుకున్నారు.

తెల్లం గులాబీ తోటలో నిలిచేనా... కాంగ్రెస్ గూటికి చేరేనా..?

- తెల్లం పార్టీ మార్పుపై సోషల్ మీడియాలో వైరల్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ఎట్టకేలకు భద్రాచలం గడ్డపై గులాబీ జెండా ఎగరేసిన సంతోషం ఆ పార్టీ కార్యకర్తలలో ఎంతో కాలం నిలిచేటట్టు కనిపించడం లేదు. పూర్తిస్థాయిలో ఫలితాలు వెలబడక ముందే పొంగులేటి సమక్షంలో తెల్లం వెంకటరావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నట్లు నెట్టింట్లో వార్తలు వైరల్ అయినాయి. రాజకీయ ఆరంభం నుండి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో అత్యంత సన్నితంగా ఉంటున్న తెల్లం వెంకటరావు శ్రీనివాస్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరి నెలరోజులు గడవక ముందే తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరి టికెట్ సాధించి అనూహ్యంగా ఎన్నికల్లో గెలుపొందిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా వెలుబడిన ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న నేపథ్యంలో తెల్లం బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతారా లేక తన రాజకీయ గురువు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరతారా అన్న విషయం ఇప్పుడు చర్చనియాంషంగా మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కరిని కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనని శబదం చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన అత్యంత సన్నితుడైన తెల్లం వెంకట్రావుని బీఆర్ఎస్ పార్టీలో నిలవనిస్తారా అన్నది ప్రశ్నగా మిగిలింది. తెల్ల వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో సైతం ప్రభుత్వంలో అధికారులు ఉన్న పార్టీ ఇక్కడ అధికారంలో ఉంటే అభివృద్ధి సాధ్యమవుతుందని పదేపదే ప్రచారం చేయటంతో ఇప్పుడు గెలిపించిన పార్టీలో ఉంటారా రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారా అన్నది తెలియాల్సి ఉంది. ఏదేమైనప్పటికీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ గెలిచిన ఏకైక సీటుని నిలబెట్టుకుంటుందా కాంగ్రెస్ గుంపులో కలుపుతుందా అన్నది మరి కొన్ని రోజుల్లో తేలిపోతుంది.

జారేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-చండ్రుగొండ

ఎమ్మెల్యే జారే ఆదినారాయణను రావికంపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిన కోటేశ్వరరావు, బానోత్ కిషన్, భూక్య సుధాకర్, పిన్నిబోయిన సతీష్, ఇనుముల ఉపేందర్ తదితరులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

బీఆర్ఎస్‌లోనే కొనసాగుతా...

- పార్టీ మారుతున్నట్టు ప్రచారం అవాస్తవం
- తెల్లం వెంకట్రావు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

తన పై ఎంతో నమ్మకంతో ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన తనయుడు కెటి రామారావులు తన ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని ఈ సదవకాశాన్ని ప్రజల కోసమే ఉపయోగించుకుంటూ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని భద్రాచలం అసెంబ్లీ స్థానం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన తెల్లం వెంకట్రావు అన్నారు. పాల్వంచ కౌంటింగ్ కేంద్రం నుండి వచ్చిన ఆయనకు పార్టీ శ్రేణులు బ్రిడ్జి సెంటర్‌లో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తాను పార్టీ మారుతున్నట్లు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుందని దీనిని తాను తీవ్రంగా ఖండించడంతో పాటు అవాస్తవం అన్నారు.

ఆనవాయితీనే కొనసాగించిన పినపాక ఓటర్లు

- రేగాకు రెండోసారి అవకాశం ఇవ్వని వైనం
- బంపర్ మెజారిటీతో కాంగ్రెస్‌ను గెలిపించిన ప్రజలు
- ముందే చెప్పిన 'నవతెలంగాణ'

నవతెలంగాణ-అశ్వాపురం


ఆనవాయితీ కొనసాగుతుందా..?

పినపాక నియోజకవర్గం ఏర్పడిన తర్వాత 2004 సంవత్సరం నుండి 2018 వరకు మూడు పర్యాయాలు నియోజకవర్గంలోని ఓటర్లు ఒక్కొక్క అభ్యర్థికి ఐదేళ్ల పాటే అవకాశం కల్పించారు. అయితే 2018లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన రేగా కాంతారావు అభివృద్ధి పేరుతో బీఆర్ఎస్ పార్టీలో చేరాడు. ఈ నేపథ్యంలో పినపాక నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ తనదైన శైలిలో ముద్ర వేసుకున్నాడు. ఇటువంటి తరుణంలో 2023లో జరుగు అసెంబ్లీ ఎన్నికలలో మరో మారు తానే గెలుస్తానని పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నాడు. అంతేకాకుండా తన అనుచర గణంతో సోషల్ మీడియాలో ఉవ్వెత్తున ప్రసారాన్ని కొనసాగించారు. ఈ ప్రచారాలను గమనించిన నవతెలంగాణ గడచిన చరిత్రను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. పినపాక నియోజకవర్గ ప్రజలు గతంలో మాదిరిగా ఐదేళ్ళే అవకాశం కల్పిస్తారా లేక ఆనవాయితీని కొనసాగిస్తారా..? అన్న కోణంలో కథనాన్ని రాసింది. ఉమ్మడి బూర్గంపాడు నియోజకవర్గంగా ఉన్నప్పుడు కమ్యూనిస్టు పార్టీ అయిన సిపిఐ నుండి కుంజా బిక్షం వరుసగా రెండు పర్యాయాలు గెలిచాడు. అనంతరం నియోజకవర్గాల పునర్విభజన అయినాక ఆయన రికార్డును ఇంతవరకు ఎవరూ సమం చేయలేదు. ఈ సారైనా రేగా కాంతారావు పినపాక నియోజకవర్గంలో గెలిచి కుంజా బిక్షం రికార్డును సమం చేస్తాడా అన్న కోణంలో ప్రజలు ఎదురు చూశారు. అయితే గెలుపుపై ఎంతో ధీమాను వ్యక్తం చేసిన రేగా కాంతారావుకు చేదు అనుభవమే ఎదురైంది. ఆదివారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో ఎక్కడ పాయానికి అడ్డుకట్ట వేయలేకపోయాడు. ప్రతి పోలింగ్ బూత్‌లో పాయం విజయ దుందుభితో దూసుకుపోతూ ఏకంగా 34129 ఓట్ల మెజారిటీతో విజయాన్ని కైవాసం చేసుకున్నాడు. ఈ ఆనవాయితీ కొనసాగుతుందా లేదా అని నవతెలంగాణ ముందే ఊహించి అక్టోబర్ 29న కథనాన్ని ప్రచురించింది.

నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదములు

- సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్య

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



గత నెల 30వ తేదీన జరిగిన శాసనసభ ఎన్నికలలో సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేసిన కారం పుల్లయ్యకు ఓట్లు వేసిన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు కొనసాగిస్తానని ఆయన తెలిపారు. ఆదివారం ఆయన ఎన్నికల ఫలితాల పట్ల మాట్లాడారు. ఈ ఎన్నికలో గెలిచిన తెల్లం వెంకట్రావుకు అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికల్లో డబ్బు ప్రభావంతో బీఆర్ఎస్ గెలిచిందని విమర్శించారు. పనిచేసే వారికి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. రానున్న కాలంలో గెలిచిన ప్రజాప్రతి చిత్తశద్ధితో పోరాడి నిధులు సాధించాలని కోరారు. సాధించకపోయి నట్లయితే ప్రజల తరపున పోరాటం చేస్తామని అన్నారు. భద్రాచలం నియోజ కవర్గం అనేక విధాలుగా వివక్షకు, అన్యాయానికి, అభివృద్ధికి దూరమైందని అన్నారు. రానున్న ప్రభుత్వమైన భద్రాచలం నియోజకవర్గంపై చిత్తశుద్ధితో నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ప్రజలు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వాలపై జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని అన్నారు.

కూనంనేనికి శుభాకాంక్షలు

- గెలుపునకు కృషి చేసిన కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎం), టీడీపీ కార్యకర్తలకు ధన్యవాదాలు

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ పార్టీ అభ్యర్థి కునంనేని సాంబశివరావు గెలుపుకి అహర్నిశలు కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ సైనికులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఆదివారం కూనంనేని విజయం సందర్భంగా విద్యానగర్ కాలనీ క్యాంపు కార్యాలయం వద్ద బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. నియోజకవర్గంలో, రాష్ట్రంలో అరాచక పాలనకు చరన గీతం పాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీతో కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంబరాలలో తూము చౌదరి, ఆళ్ల మురళి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


భారీగా తరలివచ్చిన సీపీఐ, టీడీపీ, కాంగ్రెస్ కార్యకర్తలు

పాల్వంచ : కూనంనేని ఓట్ల లెక్కింపు కేంద్రం నుంచి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అల్లూరి సెంటర్‌కు చేరుకున్న ఆయనకు అప్పటికే అక్కడ వందల సంఖ్యలో చేరుకున్న కాంగ్రెస్, సిపిఐ, టిడిపి కార్యకర్తలకు అభివాదం చేసుకుంటూ పాల్వంచ పురువీధుల్లో వేల మందితో ర్యాలీ కొనసాగించారు. కాంగ్రెస్ నాయకులు పట్టణ అధ్యక్షులు రంగారావు, కొత్వాల శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి ముత్తయ్య, సిపిఐ నాయకులు సాయిబాబా, పూర్ణ, ప్రసాద్, తెలుగుదేశం నాయకులు అనంతరాములు కూనంనేనికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఫలించిన ఎమ్మెల్సీ తాతా మధు మంత్రాగం

తెల్లం గెలుపునకు విశేష కృషి

నవతెలంగాణ-దుమ్ముగూడెం

అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి నియోజకవర్గానికి ఎన్నికల ఇన్‌చార్జ్‌లను నియమించారు. కాంగ్రెస్ నాయకులు పాలేరు ఎమ్మెల్యేగా గెలుపొందిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ నుండి ఒక్కరిని కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనని శపధం చేయడంతో ఆయన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తగా పెద్ద చర్చకు దారి తీశాయి. దీంతో ముఖ్యమంత్రి కెసిఆర్ సైతం ఉమ్మడి ఖమ్మం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పది నియోజకవర్గాలకు ఎన్నికల ఇన్‌చార్జ్‌లను నియమించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయన నియమించిన ఇన్‌చార్జ్‌ల మంత్రాంగం ఎక్కడా పని చేయలేదు. ఒక్క భద్రాచలంలో మాత్రం తాతా మధు వెంకట్రావు గెలుపు భాధ్యతను తన భజ స్కంధాల పై వేసుకున్నారు. నియోజవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలో తన అనూయులను ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పు సమాచారం తెలుసుకునే వాడు. ఆయన నియమించిన అబ్జర్వర్లు ఎప్పటికి అప్పుడు మండల నయకత్వాన్ని అప్రమత్తం చేసేవారు. వెంకట్రావు గెలుపును కెసిఆర్‌కు మొదటి గెలుపుగా ఇస్తానని చెప్పిన విదంగానే రాజకీయ వ్యూహంతో రాత్రి పగలు కష్టపడి అన్నీ తానై వ్యవహరించి తెల్లం వెంకట్రావు విజయం ఆయన సొంతం అనే చెప్పవచ్చు.

ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ

- కలెక్టర్ ప్రియాంక అలా హర్షం

నవతెలంగాణ-పాల్వంచ



ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడం పట్ల కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 9వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వాటి నుంచి నవంబర్ 30వ తేదీన పోలింగ్, 3వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ, సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని ఆమె పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె అభినందనలు తెలియజేశారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన మన జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులను, అనధికారులను జిల్లా ప్రజలను, పాత్రికేయులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

కాంగ్రెస్ సునామి...

- గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు
- ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా

నవతెలంగాణ-మణుగూరు



2023 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ సునామి వలన బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలయిందని కాంగ్రెస్ అభ్యర్థులందరినీ ప్రజలు గెలి చారని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం శాసనసభ్యులు గెలిచిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గెలిపించిన ప్రజలకు బలపరిచిన సీపీఐ పార్టీ తెలుగుదేశం వైఎస్ ఆర్‌టీపీ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. జీవితమంతా ప్రజలకి జీవితాన్ని అంకితం చేస్తానని అన్నారు. ఏ ఆపద వచ్చిన ఆదుకుంటానని హామీ ఇచ్చారు. పేద ప్రజలకు సేవ చేస్తానన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను అందరికీ అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

ప్రజా తీర్పును గౌరవిస్తాం : రేగా

నవతెలంగాణ-మణుగూరు

2023 సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం బాధాకరం, అని ప్రజా తీర్పును గౌరవిస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. ఆదివారం ఎన్నికల ఫలితాలు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రజా తీర్పును గౌరవిస్తామని అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పని చేస్తామని అన్నారు.

అత్యధిక మెజార్టీ సాధించిన జారే

- గత ఎన్నికల్లో కంటే మెచ్చాకు తగ్గిన ఓట్లు
- మూడో స్థానంలో సీపీఐ(ఎం)

అభ్యర్థి	పార్టీ	ఓట్లు
జారే ఆదినారాయణ	కాంగ్రెస్	74993
మెచ్చా నాగేశ్వరరావు	బీఆర్ఎస్	46,188
అర్జున్ రావు పిట్టల	సీపీఐ(ఎం)	2,488
ముయ్యబోయిన ఉమాదేవి	జనసేన	2,281
కిషోర్ కల్లూరు	ప్రజా పంథా	1,907
పద్దం వెంకట రమణ	ఎడీఆర్పీ	1,754
మడకం ప్రసాద్	బీఎస్పీ	1,580
నోటా		1,363
తంబల్ల రవి	స్వతంత్ర	922
ఊకే రవి	జీడీపీ	857
మనుగొండ వెంకటముత్యం	బీసీవైపీ	678
కుంజా నాగమణి	స్వతంత్ర	484
ఊకే ముక్తేశ్వర రావు		419
ఆంగోతు క్రిష్ణ		232
కన్నెబోయిన వెంకట నర్సయ్య	జీజీపీ	178



నవతెలంగాణ-అశ్వారావుపేట

గత ఎన్నికల్లో ఎవరికీ రానంత మెజార్టీ ప్రస్తుత ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు రాగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గత ఎన్నికల్లో కంటే ఈ ఎన్నికల్లో ఓట్లు తగ్గాయి. ఈ ఎన్నికల్లో 1,55,961 మంది ఓటర్లకు గానూ 1,35,591 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో జారే ఆదినారాయణకు 74,993, మెచ్చా నాగేశ్వరరావుకు 46,188 ఓట్లు పొందారు. అయితే తెలుగు దేశం అభ్యర్థిగా 2014 పోటీ పడిన మెచ్చా నాగేశ్వరరావు సైకిల్ గుర్తుకు 48,616 ఓట్లు రాగా, 2018లో 61,124 ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో ఆయన బీఆర్ఎస్ అభ్యర్థిగా కారు గుర్తు పై పోటీ పడగా 46,188 ఓట్లు మాత్రమే వచ్చాయి. ప్రస్తుతం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ 2014లో బీఆర్ఎస్ అభ్యర్థిగా కారు గుర్తు పై పోటీ చేయగా 13,217 ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో ఈయన కాంగ్రెస్ అభ్యర్థిగా హస్తం గుర్తు పై పోటీ చేసి 71,993 ఓట్లు సాధించారు. దీంతో ఈయన 28,805 ఓట్లు ఆధిక్యం సాధించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 14 మంది పోటీ పడ్డారు.

ప్రభావం చూపని కేసీఆర్, కేటీఆర్ ప్రచారం

నవతెలంగాణ-అశ్వారావుపేట



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన నాటి నుండి గత రెండు సార్లు ఈ నియోజక వర్గంలో ఎన్నికలు జరిగినా ఒక్క సారీ కూడా బీఆర్ఎస్ గెలవలేదు. దీంతో ఈ సారైనా గెలిచి తీరుతామని బీఆర్ఎస్ అధిష్టానం శతవిధాలా ప్రయత్నించింది. ఈ క్రమంలో గత నెల 13 తేదీన దమ్మపేటలో కేసీఆర్, 19 తేదీన అశ్వారావుపేటలో కేటీఆర్ సభలు ఏర్పాటు చేసారు. ఈ రెండు సభలకు అధిక మొత్తంలో జనాలను తరలించారు. ఈ సభల్లో తండ్రీ కొడుకులు ఇద్దరూ హామీలు ఇచ్చారు. పరిపాలనా పరమైన వ్యతిరేకతతో పాటు, స్థానిక నాయకత్వంలో సమన్వయ లోపం, పధకాలను అమలు చేసే క్రమంలో అధికారి పార్టీ వారికే ప్రాధాన్యం అనే విధానంలో నాయకులు వెంట తిరిగిన వారికే ఇవ్వడం లాంటి అంశాలు మెచ్చా అపజయానికి కారణం అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయినా ఈ నియోజక వర్గం ప్రజలు ఎప్పటికప్పుడు మార్పును కోరుకుంటారు. ఒక సారి గెలిపించిన వారిని రెండో సారి ఓడిస్తారు. వగ్గెల మిత్ర సేన, తాటి వెంకటేశ్వర్లు, నేడు మెచ్చా నాగేశ్వరరావులు గెలిచి ఓడిన వారే ప్రతీ సారి ఇక్కడ కొత్త వారికే అవకాశం ఇస్తారు ఇక్కడి ఓటర్లు.

రాగమయి విజయం పట్ల సంబరాలు

నవతెలంగాణ-తల్లాడ

సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టరగమయి విజయం పట్ల తల్లాడ మండలంలో ఆదివారం కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. గత పది సంవత్సరాలుగా పట్టిన గ్రహణం విడిపోయిందని, రాబోయే కాలంలో మంచి పాలన కాంగ్రెస్ పార్టీ నుండి ఆశిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అన్ని వర్గాల వారికి శ్రేయస్కరం అన్నారు.

అగ్ని బాధితులను ఆదుకున్న మేమున్నాం కమిటీ

నవతెలంగాణ-చర్ల



చర్ల మండలం కలివేరు గ్రామం రజ్ బలి కాలనీ (భట్టిగూడెం)కి చెందిన బుటారి జోగయ్యకు చెందిన నివాస గృహం విద్యుద్ఘాతంతో పూర్తిగా కాలిపోయింది. కట్టు బట్టలతో నిరాశ్రయులైన ఈ కుటుంబాన్ని ఆదుకోవడానికి మీకోసం మేమున్నాం టీం ముందుకొచ్చి ఆదివారం రూ.1500 నగదు, 6,000 విలువైన నిత్యావసర వస్తువులు, కిరాణా, గిన్నెలు, బియ్యం, చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కష్టకాలంలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకొనే క్రమంలో మీకోసం మేమున్నాం టీం ఎప్పుడూ ముందుంటుందని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలివేరు సర్పంచ్ శ్యామల పద్మ, దొడ్డి సూరిబాబు, బొజ్జ రాధికా రాణి, ఎన్‌విఎస్ఎన్ చారి, గూబ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంబురాలలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

ఉత్కంఠగా కొనసాగిన ఓట్ల లెక్కింపు పక్రియలో తెల్లం వెంకట్రావు విజకేతనంతో ఎగురవేయడంతో ఆయన గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కారర్యకర్తలు డివిజన్ వ్యాప్తంగా సంబురాలు చేసుకున్నారు. ఎన్నికల అమలులో ఉన్నప్పటికీ అవి ఏమీ పట్టని విదంగా అవధులు లేని ఆనందంతో పెద్ద ఎత్తున భాణ సంచా కాలుస్తూ, డప్పులు, డిజెలతో విజయకేతనం చూపిస్తూ జై తెల్లం అంటూ నినాదాలు చేశారు. బండిరేవు గ్రామంలో జెడ్పీటీసి తెల్లం వెంకట్రావు సోదరి తెల్లం సీతమ్మ పార్టీ కార్యకర్తలతో కలసి సంబురాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ మహిళా కార్యకర్తలతో కలసి ఆడి పాడారు. ఏది ఎమైనా తెల్లం గెలుపుతో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు డివిజన్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారనే చెప్పవచ్చు.

కోరం కనకయ్య గెలుపు సంబురాలు

నవతెలంగాణ-కామేపల్లి

ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపుతో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆద్వర్యంలో కార్యకర్తలు బాణాసంచాలు పేల్చి స్వీట్లు మిఠాయిలు పంపిణీ చేశారు. గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశామన్నారు. గెలుపే దేహంగా పనిచేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అహర్నిశలు కృషి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, ఫత్తే ఆహ్మద్, అప్పన పిచ్చయ్య, మాజీసర్పంచ్ అరెం రవి, ఎంపిటిసిలు రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సునిత లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు లాకావత్ సునీత, కొడెం సులోచన, ఇమ్మడి రామనాథం, రడబోతు గోపిరెడ్డి, బాబు, రాజేష్, బండి నర్సింహారావు, అజ్మీర పాపియా, లాలు, శివ, గండు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

జారే గెలుపు సంబరాలు

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

జారే అదినారాయణ విజయం సాధించడంతో మండలంలో అన్ని గ్రామాల్లో బాణసంచాలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అన్నపురెడ్డిపల్లిలో కాంగ్రెస్ 168, పెట్లం 505, తోట్టిపంపు 95, రాజపురం 468, మర్రిగూడెం 280, అబ్బుగూడెం 136, మహిబూబ్ నగర్ 52 మెజార్టీ ఓట్లు కాంగ్రెస్ పార్టీ సాధించగా బీఆర్ఎస్ పార్టీ భీమునిగూడెం 32, యర్రగుంట 48, ఊటుపల్లి 21 స్వల్ప మెజార్టీ ఓట్లు సాధించి మండలంలో 1538 ఓట్లు కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సాధించడంతో మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా బాణా సంచాలు కాల్చి స్వీట్ పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కుమార్, దుబాకుల రాము, లాలయ్య, డండి అప్పయ్య, రామిరెడ్డి, గణపతి రెడ్డి, రాఘవులు, ఇండ్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా కాంగ్రెస్ సంబురాలు

నవతెలంగాణ-బూర్గంపాడు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధికంగా ప్రజలు ఓట్లు వేసి గెలిపించడంతో బూర్గంపాడు మండలంలో వాడవాడలా కాంగ్రెస్ సంబరాలను ఆ పార్టీ శ్రేణులు జరుపుకున్నారు. ఆదివారం శాసన సభ ఫలితాలు వెలువడంతో మండలంలోని ప్రతి గ్రామంలో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు బాణాసంచి కాల్చి, భారీ ర్యాలీలు నిర్వహించి సంబరాలను జరుపుకున్నారు. అదేవిధంగా పినపాక ఎమ్మెల్యేగా పాయం వెంకటేశ్వర్లు అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో మండల కేంద్రమైన బూర్గంపాడు, పరిశ్రమ ప్రాంతమైన సారపాక, లక్ష్మీపురం మోరంపల్లి బంజర తదితర గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దుమ్ముగూడెం : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు తమ అభిమాన నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరులో విజయ సాదించడంతో దుమ్ముగూడెం కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. మండల కేంద్రమైన లక్ష్మీనగరం గ్రామంలో భాణా సంచా కాల్చి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అద్యక్షులు బత్తుల శోభన్‌బాబు, లక్ష్మీనగరం ఎంపీటీసీ మద్ది వనజ, మదిరాము, యూత్ నాయకులు సందీప్ రెడ్డి, నల్లగట్ల రమేష్, అశోక్ రెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ : మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క భారీ మెజార్టీతో నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఆనందంతో ముదిగొండ మండలంలో ఆదివారం ఊరూరా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉత్తేజం, ఉత్సాహంతో ఉరకలు వేస్తూ కాంగ్రెస్ పార్టీ జెండాలతో కాబోయే సిఎం మల్లు భట్టి విక్రమార్కంటూ నినాదాలు ఇస్తూ రంగులు చల్లుకొని విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. భారీ స్థాయిలో బాణసంచా పేల్చి సంతోషాన్ని వెల్లబుచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి కాబోయే సిఎం మల్లు భట్టి విక్రమార్క అంటూ, భట్టి నాయకత్వం వర్ధిల్లాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అరుపులు, కేకలు, ఈలలు వేస్తూ రంగులు చల్లుకొని స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్‌బాబు, నాయకులు ఉసికల రమేష్, ముదిగొండ గ్రామ ఉపసర్పంచ్ తాళ్ల శ్రీను, నాయకులు పిల్లుట్ల రాఘవ, మల్లెల అజయ్, భూక్య ధర్మానాయక్, రాయబారపు వీరబాబు, పమ్మి గ్రామ ఉపసర్పంచ్ వడ్డే మాధవరావు, యడవల్లి గ్రామం సర్పంచ్ చెరుకుపల్లి వెంకటేశ్వర్లు, న్యూలక్ష్మీపురం గ్రామ సర్పంచ్ వాగదాని కన్నయ్య, నాయకులు ఎస్డి రఫీ, పి.పురుషోత్తం, మహమ్మద్ అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు సెంటిమెంట్ సీటు ఒక్కటే

- ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థులు
- కొత్తగూడెం నుండి సీపీఐ విజయం


నవతెలంగాణ-కొత్తగూడెం


భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మరోసారి తెలంగాణ సెంటిమెంట్ కనిపించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014 అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా జలగం వెంకటరావు ఒక్కరే గెలుపొందారు. మిగతా నియోజకవర్గంలో కాంగ్రెస్, ఇతర అభ్యర్థులు గెలిచిన విషయం తెలిసిందే. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్, టీడీపీ అభ్యర్థులు గెలుపొందగా ఖమ్మం అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసిన అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ఒక్కరే టీఆర్ఎస్ అభ్యర్థిగా ఒక్కరే గెలిచారు. మరోసారి 2023 సాధారణ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావు ఒక్కరే గెలుపొందారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో మూడు కాంగ్రెస్, సిపిఐ ఒకటి, బీఆర్ఎస్ ఒక సీటును కైవసం చేసుకుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తెలంగాణ సెంటిమెంట్‌తో బీఆర్ఎస్ అభ్యర్థి భద్రాచలం నుండి ఒకరు మాత్రమే గెలవడం విశేషం.

ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు...ఇద్దరు కొత్త మొఖాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఐదు నియోజకవర్గాల్లో ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు గెలుపొందారు. 2014 ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గ నుండి పోటీ చేసి గెలిచిన కోరం కనకయ్య 2018లో ఓడి పోయారు. 2023 మరోసారి ఇల్లందునియోజక వర్గం నుండి కోరం కనకయ్య పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. కొత్తగూడెం నియోజకవర్గంలో 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలిచిన కూనంనేని సాంబశివరావు 2014 ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో కూనంనేని గెలిచారు. పినపాక నుండి పోటీ చేసిన పాయం వెంకటేశ్వర్లు గతంలో ఎమ్మెల్యేగా పనిచేశారు. అనంతరం ఓడిపోయారు. ఈసారి జరిగిన ఎన్నికల్లో గెలిచారు. మిగతా రెండు నియోజకవర్గాలైన భద్రాచలంలో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావు, ఆశ్వారావుపేటలో కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణలు ఇద్దరూ కొత్త ముఖాలే అసెంబ్లీకి వెళ్తున్నారు.

ఒక ఊరు ఇద్దరు ఎమ్మెల్యేలు





నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

ఒకే ఊరు ఒకే పార్టీ నుండి ఇద్దరు ఎమ్మెల్యేలు ఒకరు గిరిజన అభ్యర్థిగా, మరొకరు గిరిజనేతర అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం రావడం రాజకీయ చరిత్రలో ఇంత వరకు లేదు. అలాంటిది అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇద్దరు ఎమ్మెల్యేలు అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి భారీ మెజారిటీతో విజయం సాధించి ఒకే ఊరు నుండి ఇద్దరు ఎమ్మెల్యేలు చట్ట సభల్లో అడుగుపెడుతున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గండుగులుపల్లి గ్రామం నుండి అశ్వారావుపేట నియో జకవర్గం నుండి జారే అదినారాయణ ప్రత్యర్థి అభ్యర్థిపై 28606 ఓట్లు సాధించి విజయం సాధించగా మరో అభ్యర్థి ఖమ్మం నియోజకవర్గం నుండి తుమ్మల నాగేశ్వరరావు మంత్రి పువ్వాడ అజయ్ పైనే పోటీ చేసి 41664 ఓట్లు మెజార్టీ సాధించి రాష్ట్ర చరిత్రలో రికర్డు సృష్టించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో గండుగులుపల్లి మారుమూల గ్రామం నుండి తుమ్మల నాగేశ్వరావు గత ప్రభుత్వాల్లో మంత్రిగా పని చేసి 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉండటంతో మంత్రిపై పై విజయం సాధించడం రాష్ట్రంలో ఏకపక్షంగా కాంగ్రెస్ రావడంతో మళ్ళీ తుమ్మల నాగేశ్వరావుకి మత్రి పదవి వస్తుందని నియోజకవర్గ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఏది ఏమైనా ఒక ఊరు నుండి ఇద్దరు ఎమ్మెల్యేలుగా గెలవడంతో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అవినీతి లేని ప్రజాస్వామ్య పాలనను ప్రజలు బలంగా కోరుకున్నారు

- విజయం సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు
- ఉమ్మడి జిల్లా నుండి వామపక్ష ప్రాతినిధ్యం సంతోషకరం
- సీపీఐ(ఎం) అభ్యర్థుల కోసం పనిచేసిన కార్యకర్తలకు,
- ఓట్లు వేసిన ప్రజలకు ధన్యవాదాలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



నవతెలంగాణ-ఖమ్మం

రాష్ట్రంలో అవినీతి లేని, ప్రజాస్వామ్యయుతమైన పరిపాలన కావాలని ప్రజలు బలంగా కోరుకున్నందునే తెలంగాణలో బిఆర్ఎస్. ఓటమి చెందినదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయం సాధించిన అభ్యర్థులందరికీ అభినందనలు, హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉండాలని వామపక్షాలు కోరుకున్నట్లుగా కొత్తగూడెం నుండి కూనంనేని సాంబశివరావు ఎన్నిక కావటం హర్షణీయమన్నారు. గత రెండు ఎన్నికలలోలాగానే మూడవసారి కూడా బిఆర్ఎస్‌ను ఖమ్మం జిల్లా ప్రజలు తిరస్కరించారన్నారు. రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లాలో డబ్బు, మద్యం ఏరులై పారిందన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నప్పటికీ కార్పొరేట్ డబ్బు రాజకీయాలను ఎదుర్కోవటంలో సీపీఐ(ఎం), తదితర వామపక్షాలు వెనకబడి సరైన ఫలితాలు పొందలేకపోయామని వివరించారు. ప్రజాస్వామ్యయుతంగా, స్వేచ్ఛగా ఎన్నికలు జరగటం లేదన్నారు. కమ్యూనిస్టులు, ప్రజాస్వామ్యవాదులు మన ఎన్నికల విధానంలో సంస్కరణల కోసం పోరాటం చేయాల్సి ఉందన్నారు. సిపిఐ (ఎం) అభ్యర్థుల విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు, డబ్బు, మద్యం, కులం, మతం, మహా ప్రవాహాలను దాటుకుంటూ వచ్చి ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, జిల్లా అభివృద్ధికి నూతన ప్రతినిధులకు, ప్రభుత్వానికి తమ సహకారాన్ని అందిస్తామన్నారు.



కారేపల్లిలో కాంగ్రెస్ విజయోత్సవం

సందడి చేసిన యువజనం

నవతెలంగాణ-కారేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంకి రావటం వైరా నియోజకర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ గెలుపుతో కారేపల్లి మండలంలోనికాంగ్రెస్ శ్రేణులలో నూతనోత్సవాన్ని నింపింది. గెలుపును ఆస్వాదిస్తూ కాంగ్రెస్ శ్రేణులు మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, ఎస్సీసెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోవీ) ఆధ్వర్యంలో కారేపల్లిలో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్, తులిశ్యాతండా, భాగ్యనగర్‌తండాసలో బాణాసంచా కాల్చి రంగులు చల్లుకుంటూ, మిఠాయిలు పంచుతూ సంబురాన్ని ఘనంగా నిర్వహించారు. యువకులు మోటర్ సైకిళ్లపై ర్యాలీగా తిరుగుతూ కేరింతలతో సందడి చేశారు. ఈసందర్భంగా తలారి చంద్రప్రకాశ్, మేదరి వీరప్రతాఫ్(టోనీ)లు మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపుతో పేదల ప్రభుత్వం వచ్చిందన్నారు. నిరంకుశ పాలన నుండి ప్రజలకు విముక్తి లభించిందన్నారు. ఈకార్యక్రమంలో సోసైటీ డైరక్టర్ బానోత్ హీరాలాల్, కాంగ్రెస్ నాయకులు సురేందర్‌మనియార్, పొలగాని శ్రీనివాస్, సపావట్ నాగులు, గుగులోత్ భీముడు, వాంకుడోత్ గోపాల్, పాలిక లింగయ్య, భూక్యా రాంచందర్, ఇమ్మడి సీతారాములు పాల్గొన్నారు.



నవ శకానికి నాంది...!

- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలది చారిత్రాత్మక తీర్పు
- భారీ మెజారిటీ అందించిన ప్రజలకు శిరస్సు వంచి వందనాలు
- సుపరిపాలన అందించి తెలంగాణ ప్రజల రుణం తీర్చుకుంటాం
- పాలేరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-ఖమ్మం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజలు నవశకానికి నాంది పలుకుతూ..మొత్తం పది సీట్లకు గాను..9 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం హర్షణీయమని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆనంద వ్యక్తం చేశారు. ఆదివారం జరిగిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో 56,004 ఓట్ల భారీ మెజారిటీతో పాలేరులో తనను గెలిపించిన ప్రజలకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో నిరంకుశ బిఆర్ఎస్ పాలకులను ఇంటికి సాగనంపి, కాంగ్రెస్‌కు పట్టం కట్టడం పట్ల ఆనంద వ్యక్తం చేశారు. పాలేరుతో పాటు మిగిలిన స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధికారాన్ని కట్టబెట్టిన తెలంగాణ ప్రజలకు ఇందిరమ్మ రాజ్యం ద్వారా సుపరిపాలన అందించి వారి రుణం తీర్చుకుంటామని పేర్కొన్నారు.



తెల్లం వెంకట్రావును అభినందించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కారేపల్లి

భద్రాచలం అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావును ఆయన ఎన్నికల ఇంచార్జీగా వ్యవహరించిన బీఆర్ఎస్ యూత్ నాయకులు ముత్యాల వెంకటప్పారావు శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏకైక బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా తెల్లం వెంకట్రావు గెలవటంతో ఆయనను కలిసిన ముత్యాల వెంకటప్పారావు అభినందలు తెలిపారు. దుమ్ముగూడెం మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జీగా పని చేసిన ముత్యాల వెంకటప్పారావు ఆ మండలంలో అధిక మెజార్టీ తీసుకరావటంలో కృషి చేశారు. బీఆర్ఎస్ విజయానికి కృషి చేసిన వెంకటప్పారావును ఎమ్మెల్సీ తాతా మధు అభినందించారు.

ఇది ప్రజా విజయం

- కూనంనేని గెలుపుకు తోడ్పాడిన వారికి కృతజ్ఞతలు : సీపీఐ నేత బాగం

నవతెలంగాణ-ఖమ్మం

తెలంగాణలో అవినీతి, అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారని సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్, సీపీఐ అభ్యర్థులను గెలిపించిన ఓటర్లకు ఆయన కృత్షతలు తెలిపారు. సీపీఐ, కాంగ్రెస్ పొత్తును ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు స్వాగతించారని హేమంతరావు పేర్కొన్నారు. రెండు పార్టీల సరస్పర సహకారం ఇంతటి భారీ విజయానికి కారణమైదని తెలిపారు. కొత్తగూడెం నియోజక వర్గంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయానికి కారణమైన సీపీఐ(ఎం), కాంగ్రెస్, టిడిపి, టిజెఎస్ పార్టీల కార్యకర్తలు, నాయకులతో ప్రజా సంఘాల నాయకులకు సిపిఐ పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా కమ్యూనిస్టు పార్టీ పని చేస్తుందని హేమంతరావు తెలిపారు. నూతనంగా ఏర్పడే ప్రభుత్వం ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు.

పేలుడుతో కంపించిన భూమి

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లిలో మండలంలో ఆదివారం ఉదయం 9.10 గంటల సమయంలో పెద్ద పేలుడుతో భూమి కంపించింది. కారేపల్లి, విశ్వనాధపల్లి, గేటుకారేపల్లి, కమలాపురం ప్రాంతాల్లో పేలుడు భూమి కంపనలు చోటుచేసుకోవటంతో గ్రామస్తులు ఉలికి పడ్డారు. భూకంపించటంతో ఇండ్లలో వస్తువులు పడిపోవటంతో పేలుడు ఎక్కడి నుండి వచ్చిందో భూమి ఎందుకు కంపించిందో సమాచారం తెలుసుకోవటానికి అనేక మంది ప్రయత్నించారు. సమీపంలో మాధారం డోలమైట్ మైన్స్ లో ఆదివారం సెలవు కావటంతో బ్లాస్టింగ్ జరపలేదని అధికారులు సమాచారం ఇచ్చారు. అధికారులు ఎన్నికల కౌంటింగ్ లో ఉండటంతో కంపనల సమాచారం తెల్వలేదు. పేలుడు భూకంపనలు ఎక్కడ నుండి వచ్చాయనే విషయం తేలాల్సి ఉంది.

రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వరంగ సంస్థల రక్షణకు, ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ల అమలుకై

చలో ఢిల్లీకి ప్రజలు తరలిరావాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్

నవతెలంగాణ-ఖమ్మం

రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వరంగ సంస్థల రక్షణకు, ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల అమలుకై సోమవారం (నేడు) దళిత, ప్రజాసంఘాలు నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల పూర్తి చేసుకున్న అట్టడుగు వర్గాలైనా దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ, వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికీ వారి దరిచేలా లేదని పేర్కొన్నారు. తిరోగమన భావజాలం కలిగిన బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాజ్యాంగ హక్కులపైన దాడి తీవ్రతం చేస్తుందని తెలిపారు. రాజ్యాంగానికి గుండె కాయ లాంటి ప్రజాస్వామ్యం, సామ్యవాదం అనే పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుండి తొలగించి పౌరుల ప్రజాతంత్ర హక్కులపై ఉక్కు పాదం మోపిందని, రిజర్వేషన్లు, సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తూ భారత రాజ్యాంగ స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలనే కుట్ర కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తుందని, జనాభా దామాష ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో నిధులు కేటాయించి వారి అభివృద్ధికి ఖర్చు పెట్టే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఎత్తి వేశారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నారని, దళితులు, గిరిజనులు ఐక్యంగా తిప్పికొట్టాలని, దేశంలో నేటికీ దళితులు అంటరానితనం, కులవివక్ష, దాడులు, హత్యలు అత్యాచారాలకు గురవుతూనే ఉన్నారని, మనువాద బిజెపి ప్రభుత్వం నేటికి దళితులను భూమికి, విద్యకు, వైద్యానికి, సంపదకు దూరం చేస్తున్నారని, అధికారంలోకి వచ్చిన నాటి నుండి కులవివక్షతను పెంచుపోషిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తూ విద్యా, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రయివేటు రంగాన్ని అమలు చేస్తూ ఆ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని, దేశంలో, రాష్ట్రంలో వేలాది ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్న ఎందుకు భర్తీ చేయడం లేదని, భారత రాజ్యాంగంలో దళితులకు, గిరిజనులకు అనేక హక్కులు, చట్టాలు కల్పించారని, వాటిని సరిగా అమలు చేయడం లేదని, దేశంలో దళితుల సమస్యల పరిష్కారం కోసం, దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, కులాంతర వివాహాలు చేసుకుంటున్నా జంటలకు రక్షణ కల్పించడానికి ప్రత్యేకమైన చట్టం తీసుకురావాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం సోమవారం నిర్వహిస్తున్న చలో ఢిల్లీకి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఓటమి స్వయంకృతపరాధమే...

- షాడో ఎంఎల్ఏ హరిసింగ్ తీరుతోనే జనం బేజారు
- బీఆర్ఎస్‌లో గ్రూపులకు తెరతీసి అస్తవ్యస్తం
- మున్సిపల్ చైర్మన్‌తో సహా హరిప్రియకు టికెట్ ఇవ్వొద్దని ఆనాడే అధిష్టానానికి ఫిర్యాదులు
- ఎన్నికల టైంలోనే పార్టీలు మారిన ప్రజాప్రతినిధులు, నేతలు
- డబ్బులు పంచలేదని క్యాంపు కార్యాలయం ఎదుటే జనం నిరసనలు

నవతెలంగాణ-ఇల్లందు

నియోజకవర్గంలో రూ.కోట్ల అభివృద్ధి పనులు చేశారు. ప్రజల దశాబ్దాల కల బస్‌డిపో నెరవేర్చారు. 60 ఏండ్లుగా ఎవరూ చేయని పనులు చేసింది నిజమే. ప్రజల్లో మమేకమై పనిచేశారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఎంఎల్ఏ హరిప్రియ. ప్రజల్లో వ్యక్తిగతంగా మంచి ఇమేజే ఉంది. అయినప్పటికి చిత్తుగా ఓడించారు ప్రజలు. అంతా స్వయంకృతాపరాధమే అంటున్నారు ప్రజలు. కారణం షాడో ఎంఎల్ఏగా ఉన్న భర్త హరిసింగ్ నాయక్ తీరుతోనే. వివిధ పనుల కోసం ఎంఎల్ఏ హరిప్రియను, హరిసింగ్‌ను కలవాలంటే క్యాంపు కార్యాలయంలో రోజంతా పడిగాపులు కాయాల్సిందే. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి అనేక మంది ప్రజలు నిత్యం పనులపై వస్తుంటారు. ఉదయం వస్తే సాయంత్రం వరకు ఉండాల్సి పరిస్థితి. క్యాంపు కార్యాలయంపై నుండి కిందకు వారు దిగగానే వచ్చిన జనం అంతా చుట్టుముడతారు. అక్కడే నిలబడే మాట్లాడతారు. చూద్దాం, మళ్ళీరాండి మాట్లాడుదాం అంటూ దాటవేస్తారు. వారికి ఉపయోగపడే నేతలు, కార్యకర్తలకే పనులు చేస్తారనే విమర్శలు ఉన్నాయి. వారికి కావాల్సిన నేతలు, కాంట్రాక్టర్లు, అధికారులు వస్తే వారికి నేరుగా రిసీవింగ్ ఉంటుంది. విలేకర్లకు కూడా విలువ ఇవ్వరని విమర్శలు ఉన్నాయి. భూకబ్జాలు, కాంట్రాక్టు పనుల్లో కమీషన్లు, అక్రమ భవన నిర్మాణాలు అనేకం. ఆవు చేలో మేస్తుంటె దూడ గట్టున మేస్తుందా కొందరు కార్యకర్తలు, నేతలు, ప్రజాప్రతినిధులు అదేవరుసలో ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. పథకాలలో ప్రజల నుండి చోటామోట నేతలు కమీషన్లు వసూలు చేసినట్లు కూడా ఆరోపణలు వచ్చాయి. మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్ల రగడ షాడో ఎంఎల్ఏ హరిసింగ్ పున్యమేనని ఆయన పెట్టిన చిచ్చేనని విమర్శలు ఉన్నాయి. ఆయన ప్రోద్భలంతోనే కొందరు కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం లేఖ కలెక్టర్‌కు పెట్టారని ఆరోపణలు వచ్చాయి. వారి పాలనలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులను నలుగుర్ని మార్చారు. వారికి ఎవరి మీద నమ్మకం లేదు. దీంతో పార్టీలో అసమ్మతి ఒక్కొక్కసారి భగ్గుమనేది. మళ్ళీ సర్దుకున్నట్లు కనిపించేది. అనేక మంది ముఖ్య నేతలను దూరం చేసుకున్నారు. ఐదు మండలాలలో ఇదే పరిస్థితి. అసలు ఏం చేస్తున్నాము ఎవరికి ఉపయోగపడుతున్నాము, ఎవరిని దూరం చేసుకుంటున్నామనే ఆలోచన వారికి లేదు. ప్రజలు ఎటువైపు ఉన్నారు. ఏమనుకుంటున్నారని వారి దగ్గరికి వచ్చిన విలేకరిని అడిగారు. ఎంఎల్ఏ హరిప్రియ మేడంకు మంచి ఇమేజ్ ఉంది.మీ తీరుతోనే దెబ్బతింటోందని చెబితె ఇక వారి ముఖం చూడరు. పలుచన చేసేవారు. ఎవరైనా వాస్తవాలు చెబితే మింగుడు పడదు. ఉద్యమకారులను పట్టించుకోలేదు. ఇలా అన్ని వర్గాలను దూరం చేసుకున్నారు. దీనికితోడు రాష్ట్ర వ్యాపితంగా కాంగ్రెస్ సునామి వీసింది. సునామీలో హరిప్రియ ఓటమి చవిచూసింది.



కలిసొచ్చిన కూటమి

- కారు చీకట్లే
- నేతలు పోయిన ఓటర్లు వీడలేదు
- నాయకులను కొన్నారు ఓటర్లను విస్మరించారు
- త్రిముక పోటీలో కూననేనికి విజయం



నవతెలంగాణ-పాల్వంచ

కాంగ్రెస్ కంచుకోట అయిన కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ వరపరచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు కలిసి వచ్చింది. ఆఖరి నిమిషం వరకు కొత్తగూడెం సీటును కాంగ్రెస్ కి ఇస్తారని భావించి చివరి నిమిషంలో పొత్తులో భాగంగా సిపిఐ కి కేటాయించడం అప్పటివరకు సీట్లయించిన ఎడవల్లి కష్ణ అధికార పార్టీలో చేరడంతో నాయకులు లేరని భావించారు. కానీ నేతలు పోయినంతమాత్రాన కాంగ్రెస్ లీడర్ లేదని ఫలితాలు నిరూపించాయి. ఇక గెలుపు సునాయాశమని భావించిన అధికార పార్టీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి మాజీ ఎమ్మెల్యే వెంకట్రావు నామినేషన్ దాఖలు చేయడం సిపిఐ అభ్యర్థికి కాంగ్రెస్ పార్టీతో పాటు తెలుగుదేశం సిపిఎం జన సమితి మద్దతు ఇవ్వడంతో ఆయనకు పొత్తులు కలిసి వచ్చాయి. జలగం నామినేషన్తో అధికార పార్టీ ఆందోళన మొదలైంది. దీంతో ఇతర పార్టీ నేతలు ప్రభువు చేసి అధికార పార్టీలో చేర్చుకున్నారు. విచ్చల విడిగా డబ్బులు పంపిణీ చేశారు. అయినా జలగం వెంకట్రావు గురిలో ఉండడంతో అధికార పార్టీ ఓట్లు పతిపక్ష అభ్యర్థికి కలిసొచ్చింది. ఓటర్ ముందుగానే నిర్ణయానికి వచ్చి డబ్బులు తీసుకున్న ఓట్లు మాత్రం అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేశారు. కేవలం నామినేషన్ల రోజునే నియోజవర్గానికి వచ్చి బరిలో నిలబడిన 52,971 ఓట్లు రావడం అధికార పార్టీకి ఓడిపోవడానికి కారణమైంది. వనమా వెంకటేశ్వరరావు కుటుంబం పై ఉన్న వ్యతిరేకత ఆది నుంచి మూడో స్థానానికే పరిమితం చేశారు. మార్పు కోరిన ప్రజలు కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థి కంకి కొడవలి గుర్తుకు పట్టం కట్టారు. సిపిఐ ని బలహీనపరిచేందుకు ఆ పార్టీకి చెందిన కౌన్సిలర్లను నాయకులను అంగట్లో సంతల డబ్బులు ఎలా చెప్పి కొనుగోలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. నియోజకవర్గంలో రోజురోజుకు మారుతున్న సమీకరణాలు గమనించిన ఓటర్లు వారు నిర్ణయించినట్లుగా స్థానికులు వామపక్ష వాది అయిన సాంబశివరావు పక్షాన నిలిచారు జలగం వెంకట్రావు అభివద్ధి చేశారని భావించినప్పటికీ అతను నియోజకవర్గానికి అతిథిగా వచ్చి వెళ్తారనే విమర్శలతో ప్రజలు నమ్మలేదు ఫలితంగా బి ఆర్ ఎస్ ఓట్లకు భారీగా గండి పడింది సాంబశివ గెలుపుకు తోడ్పడింద నీ చెప్పొచ్చు.

ఫలించిన జారే పదేళ్ల కృషి

- ఆదినారాయణ సేవలను గుర్తించి పట్టం కట్టిన పేట ప్రజలు
- కాంగ్రెస్‌పై అభిమానం, జారేపై మమకారంతో సాధించిన విజయం
- ఊహించని ఆధిక్యంతో గెలుపొందిన నేత

నవతెలంగాణ-చంద్రుగొండ

తెలంగాణ ఉద్యమ పోరాటంలో ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిని వదిలి ఉద్యమ పోరాటంలో చురుకైనా పాత్ర పోషించిన అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం గండుగుల పల్లి గ్రామానికి చెందిన గిరిజన బిడ్డ జారే ఆదినారాయణ, తెలంగాణ మలిదశ ఉద్యమ పోరాటంలో ప్రత్యేక మార్కును పొందారు. రాష్టం ఏర్పడ్డాక ఉద్యమ పార్టీ టీఆర్ఎస్ 2014 ఆయనకు అశ్వరావుపేట అసెంబ్లీ టికెట్ ఇచ్చినప్పటికీ వైయస్సార్ సిపి అభ్యర్థి తాటి వెంకటేశ్వరరావు పై స్వల్ప తేడా తోటి ఓడిపోయారు. అయినప్పటికీ ఏమాత్రం నిరాశ చెందక ప్రజాసేవకు అంకితమయ్యారు. జనం కష్టసుఖాలు తెలిసిన నేతగా ఎదిగారు. అంతటితో నిరాశ చెందని ఆదినారాయణ ఏ పదవి లేకుండానే ఎంతోమందికి అండగా నిలిచారు. ఆర్థికంగా ఆయన పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ ప్రజాసేవకు డబ్బు ప్రామాణికం కాదని నమ్మారు. సుమారు వెయ్యి మందికి పైగా పేద రోగులకు ఆర్థిక లబ్ధి చేకూరేలా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయించడంలో ప్రత్యేక చొరవ చూపారు. స్వయంగా రోగులను పరామర్శించడం, వారిలో ధైర్యాన్ని నింపడం పనిగా పెట్టుకున్నారు. ఆయన సహాయాన్ని పొందిన వారు నేటికి ఆయనపై మమకారాన్ని, ప్రేమాభిమానాలను పెంచుకున్నారు. తిరిగి 2018లో అశ్వరావుపేట టికెట్ ఆశించినప్పటికీ దక్కకపోవడంతో ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగారు. నమ్మినవారు నట్టేట ముంచిన ఎన్నడూ ఏ ఒక్కరిని విమర్శించని నేతగా ఎదిగారు. అదే అయనలో జనం చూసిన గొప్పతనంగా చెప్పుకోవాలి. నిత్యం నవ్వుతూ కనిపించే జారే నియోజకవర్గ వ్యాప్తంగా హలో శుభోదయం కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్న మొట్టమొదటి నేతగా గుర్తింపు పొందారు. పదేళ్లలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినప్పటికీ కేవలం సోషల్ మీడియాని నమ్ముకున్నారు తప్ప, బహిరంగ పబ్లిసిటీని కోరుకోలేదు, అందుకు ఆయన ఆర్థిక పరిస్థితి కూడా ఒకందుకు సహకరించలేదని చెప్పుకోవాలి. తాను ఒకటి తలిస్తే.. దేవుడు మరొకటి తలచినట్టు 2018 ఎన్నికల్లో తాను నమ్ముకున్న ఉద్యమ పార్టీ టిఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోయినప్పటికీ ఏమాత్రం నిరుత్సాహానికి గురి కాలేదు. ఎట్టకేలకు బలమైన కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం దక్కించుకొని ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ పొందారు. అత్యధికంగా బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చ నాగేశ్వరరావు పై 28457 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.



విజయోత్సవాల్లో కాంగ్రెస్ శ్రేణులు

మండలంలోని 14 పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు , మైనార్టీ సెల్, కిసాన్ సెల్, బీసీ సెల్, మహిళ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

ములకలపల్లి : మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారే ఆదినారాయణ భారీ మెజార్టీతో గెలవడంతో మండలంలోని గ్రామాలు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

భద్రాచలం నియోజకవర్గం

మొత్తం ఓట్లు :148,661
పోలైన ఓట్లు : 1,17,447
పోస్టల్ బ్యాలెట్ : 1164
పోటీలో ఉన్న మొత్తం అభ్యర్థులు : 14

1.తెల్లం వెంకట్రావు : 52,912 (బీఆర్ఎస్)
2) పోదాం వీరయ్య : 47,157 (కాంగ్రెస్)
3) కారం పుల్లయ్య : 5,796 (సీపీఐ(ఎం))
4) కుంజ ధర్మరావు :1,906 (బిజెపి)
మిగతా అభ్యర్థులు మరియు నోటా తో కలిపి మొత్తం : 9,217

కాంగ్రెస్ విజయోత్సవాలు

నవతెలంగాణ-కల్లూరు

అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మట్టా రాగమయి దయానంద్ అత్యధిక మెజార్టీతో గెలుపు పొందటంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వని ఏర్పాటు చేయటానికి మెజార్టీ ఎమ్మెల్యేలు గెలవడంతో ఆదివారం మండలంలో పట్టణం గ్రామాల్లో బాణసంచా కాలుస్తూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కల్లూరు పట్టణంలో పసుమర్తి చందర్రావు, తురాబలి యాకుబ్ అలీ, ఉబ్బన శ్రీనివాసరావు, బైర్ల కాంతారావు, పెద్ద బోయిన శ్రీనివాసరావు, తెలుగుదేశం నాయకులు కట్టా గోపాలరావు, జాస్తి శ్రీనివాసరావు, గ్రామాల్లో ఏనుగు సత్యంబాబు, మద్దినేని లోకేష్, తోటకూరి శేషగిరిరావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, నారపరెడ్డి, వెంకటేశ్వరరావు, తదితరుల గ్రామాల్లో ప్రదర్శన నిర్వహించారు.


కల్లూరు

తల్లాడ : తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని అధికారంలోకి వస్తున్న సందర్భంగా ఆదివారం తల్లాడ మండలంలో కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత రెండు దఫాలుగా బీఆర్ఎస్ పార్టీ పాలనను చూసాం, విసిగి వేసారిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారు. ప్రజా రంజక పాలన చేస్తూ ప్రజా మన్ననలను పొందేందుకు నాయకులు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం : తెలంగాణ రాష్టంలో నవంబర్ 30న నిర్వహించిన శాసన సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంకు కావలసిన మెజార్టీని సాధించడంతో కాంగ్రెస్, తెలుగుదేశం, వైఎస్ఆర్ టిపి పార్టీలకు చెందిన శ్రేణులు విజయోత్సవ సంబరాలను సోమవారం జరుపుకున్నారు. ఎర్రుపాలెం మండల పరిధిలో గల గ్రామాలలో కార్యకర్తలు పెద్ద ఎత్తున టపాకాయలు పేల్చి స్వీట్లు పంచి పెట్టారు. మధిర నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మల్లు భట్టి విక్రమార్క 34,538 ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సవాలలో పాల్గొన్నారు. ఎర్రుపాలెం మండలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భట్టి విక్రమార్క 6,524 ఓట్లు మెజార్టీ సాధించి నాలుగోసారి తన గెలుపును సొంతం చేసు కున్నారు.

మధిర : టీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మధిర గౌరవ అధ్యక్షులు తిమ్మినేని రామారావు ఆధ్వర్యంలో వెలువడిన తెలంగాణ అసెంబ్లీ ఫలితాల అఖండ విజయం సాధించిన సీఎల్పీ నేత, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క, అదేవిధంగా కొత్తగూడెం అసెంబ్లీ సీపీఐ అభ్యర్థి, కూనంనేని సాంబశివరావు విజయాలను ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయోత్సవ సంబరాలు తెలిపారు. టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఆర్టీసీ కుటుంబాలు గత దుష్ట ప్రభుత్వంపై పోరాటాలు చేసి సుమారు 38 మంది కార్మికులను కోల్పోయామని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై ప్రాణ త్యాగం చేసిన శ్రీకాంతాచారి, ఆర్టీసీ సమ్మె కాలంలో ప్రాణ త్యాగాలు చేసిన ఆర్టీసీ అమరవీరులకు, మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు.

గెలిచిన అభ్యర్థులు

1. సిర్పూర్
అభ్యర్థి : పాల్వాయి హరీష్‌బాబు
సమీప అభ్యర్థి : కోనేరు కోనప్ప
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 63043
మెజార్టీ : 3043

2. చెన్నూర్ (ఎస్సీ)
అభ్యర్థి : వివేక్ వెంకటస్వామి
సమీప అభ్యర్థి : బాల్క సుమన్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 87541
మెజార్టీ : 37515

3. బెల్లంపల్లి (ఎస్సీ)
అభ్యర్థి : గడ్డం వినోద్
సమీప అభ్యర్థి : దుర్గం చిన్నయ్య
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 82217
మెజార్టీ : 36878

4. మంచిర్యాల
అభ్యర్థి : ప్రేమ్‌సాగర్‌రావు
సమీప అభ్యర్థి : రఘునాథ్‌రావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 105486
మెజార్టీ : 66116

5. ఆసిఫాబాద్ (ఎస్టీ)
అభ్యర్థి : కోవలక్ష్మి
సమీప అభ్యర్థి : శ్యామనాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 82,951
మెజార్టీ : 22832

6. ఖానాపూర్ (ఎస్టీ)
అభ్యర్థి : వెడ్మ బొజ్జు
సమీప అభ్యర్థి : జాన్సన్ నాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 53921
మెజార్టీ : 4289

7. ఆదిలాబాద్
అభ్యర్థి : పాయల్ శంకర్
సమీప అభ్యర్థి : జోగు రామన్న
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66468
మెజార్టీ : 6147

8. బోథ్ (ఎస్టీ)
అభ్యర్థి : అనిల్ జాదవ్
సమీప అభ్యర్థి : సోయం బాపురావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 76297
మెజార్టీ : 23023

9. నిర్మల్
అభ్యర్థి : ఏలేటి మహేశ్వర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ఇంద్రకరణ్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 106400
మెజార్టీ : 50,703

10. ముధోల్
అభ్యర్థి : రామారావు పటేల్
సమీప అభ్యర్థి : విఠల్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 97501
మెజార్టీ : 15489

11. ఆర్మూర్
అభ్యర్థి : పైడి రాకేశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి : పాద్యటూరి వినయ్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,658
మెజార్టీ : 29,669

12. బోధన్
అభ్యర్థి : పి.సుదర్శన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : షకీల్ ఆమేర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66,963
మెజార్టీ : 3,062

13. జుక్కల్ (ఎస్సీ)
అభ్యర్థి : తోట లక్ష్మీకాంతారావు
సమీప అభ్యర్థి : హన్మంత్‌షిండే
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 64,489
మెజార్టీ : 1,152

14. బాన్సువాడ
అభ్యర్థి : పోచారం శ్రీనివాస్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ఏనుగు రవీందర్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 76,278
మెజార్టీ : 23,464

15. ఎల్లారెడ్డి
అభ్యర్థి : మదన్‌మోహన్‌రావు
సమీప అభ్యర్థి : జాజాల సురేందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 86,989
మెజార్టీ : 24,001

16. కామారెడ్డి
అభ్యర్థి : వెంకటరమణారెడ్డి
సమీప అభ్యర్థి : కేసీఆర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66,652
మెజార్టీ : 6,741

17. నిజామాబాద్ (అర్బన్)
అభ్యర్థి : ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త
సమీప అభ్యర్థి : షబ్బీర్‌అలీ
పోలైన ఓట్లు : 1,84,332
వచ్చిన ఓట్లు : 75,240
మెజార్టీ : 15,387

18. నిజామాబాద్ (రూరల్)
అభ్యర్థి : రేకులపల్లి భూపతిరెడ్డి
సమీప అభ్యర్థి : బాజిరెడ్డి గోవర్ధన్
పోలైన ఓట్లు : 1,95,018
వచ్చిన ఓట్లు : 78,378
మెజార్టీ : 21,963

19. బాల్కొండ
అభ్యర్థి : వేముల ప్రశాంత్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ముత్యాల సునీల్‌కుమార్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 70,417
మెజార్టీ : 4,553

20. కోరట్ల
అభ్యర్థి : డాక్టర్ కే.సంజయ్
సమీప అభ్యర్థి : ధర్మపురి అర్వింద్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,115
మెజార్టీ : 10,305

21. జగిత్యాల్
అభ్యర్థి : డాక్టర్.సంజయ్
సమీప అభ్యర్థి : టీ.జీవన్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 70,243
మెజార్టీ : 15,822

22. ధర్మపురి (ఎస్సీ)
అభ్యర్థి : అడ్లూరిలక్ష్మణ్‌కుమార్
సమీప అభ్యర్థి : కొప్పుల ఈశ్వర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 91,393
మెజార్టీ : 22,039

23. రామగుండం
అభ్యర్థి : మక్కాన్‌సింగ్‌ఠాకూర్
సమీప అభ్యర్థి : కోరుకంటి చందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 92,227
మెజార్టీ : 56,794

24.మంథని
అభ్యర్థి : దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
సమీప అభ్యర్థి : పుట్టమధు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,03,822
మెజార్టీ : 31,380

25. పెద్దపల్లె
అభ్యర్థి : విజయరమణరావు
సమీప అభ్యర్థి : దాసరి మనోహర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,18,888
మెజార్టీ : 55,108

26. కరీంనగర్
అభ్యర్థి : గంగుల కమలాకర్
సమీప అభ్యర్థి : బండిసంజయ్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 90,438
మెజార్టీ : 3,169

27. చొప్పదండి (ఎస్సీ)
అభ్యర్థి : మేడిపల్లి సత్యం
సమీప అభ్యర్థి : సుంకెరవిశంకర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 90,395
మెజార్టీ : 37,439

28. వేములవాడ
అభ్యర్థి : ఆదిశ్రీనివాస్
సమీప అభ్యర్థి : లక్ష్మీనర్సింహరావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 71,451
మెజార్టీ : 14,581

29. సిరిసిల్లా
అభ్యర్థి : కేటీఆర్
సమీప అభ్యర్థి : కేకే మహేందర్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 89,244
మెజార్టీ : 29,687

30. మాన్‌కొండూరు
అభ్యర్థి : కే.సత్యనారాయణ
సమీప అభ్యర్థి : రసమయిబాలకిషన్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 96,773
మెజార్టీ : 32,365

31. హుజురాబాద్
అభ్యర్థి : పాడికౌశిక్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ఈటెల రాజేందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 80,333
మెజార్టీ : 16,873

32. హుస్నాబాద్
అభ్యర్థి : పొన్నంప్రభాకర్
సమీప అభ్యర్థి : ఒడితెల సతీష్‌బాబు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,00,955
మెజార్టీ : 19,344

33. సిద్దిపేట
అభ్యర్థి : టి.హరీశ్‌రావు
సమీప అభ్యర్థి : పూజల హరికృష్ణ
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,04,109
మెజార్టీ : 81,620

34. మెదక్
అభ్యర్థి : మైనంపల్లి రోహిత్‌రావు
సమీప అభ్యర్థి : పద్మాదేవేందర్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 87,126
మెజార్టీ : 10,157

35. నారాయణఖేడ్
అభ్యర్థి : పట్లోళ్ల సంజీవరెడ్డి
సమీప అభ్యర్థి : మహారెడ్డి భూపాల్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 90,281
మెజార్టీ : 5,766

36. అంధోల్ (ఎస్సీ)
అభ్యర్థి : దామోదర రాజనర్సింహ
సమీప అభ్యర్థి : చంటి క్రాంతి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,14,147
మెజార్టీ : 28,193

37. నర్సాపూర్
అభ్యర్థి : వి.సునీతారెడ్డి
సమీప అభ్యర్థి : ఆవుల రాజిరెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 88,410
మెజార్టీ : 8,855

38. జహీరాబాద్ ఎస్సీ
అభ్యర్థి : కె.మాణిక్యరావు
సమీప అభ్యర్థి : ఏ.చంద్రశేఖర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 96,913
మెజార్టీ : 13,310

39. సంగారెడ్డి
అభ్యర్థి : చింత ప్రభాకర్
సమీప అభ్యర్థి : జయప్రకాశ్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 82,614
మెజార్టీ : 9,297

40. పటాన్‌చెరు
అభ్యర్థి : గూడెం మహిపాల్‌రెడ్డి
సమీప అభ్యర్థి : కాటా శ్రీనివాస్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,05,387
మెజార్టీ : 7,091

41. దుబ్బాక
అభ్యర్థి : కొత్త ప్రభాకర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : రఘునందన్‌రావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 97,451
మెజార్టీ : 53,707

42. గజ్వేల్
అభ్యర్థి : కేసీఆర్
సమీప అభ్యర్థి : ఈటెల రాజేందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,11,244
మెజార్టీ : 45,283

43. మేడ్చెల్
అభ్యర్థి : మల్లారెడ్డి
సమీప అభ్యర్థి : వజ్రేష్ యాదవ్
పోలైన ఓట్లు : 6,37,838
వచ్చిన ఓట్లు : 1,86,017
మెజార్టీ : 33,419

44. మల్కాజిగిరి
అభ్యర్థి : మర్రి రాజశేఖరరెడ్డి
సమీప అభ్యర్థి : మైనంపల్లి హనుమంతురావు
పోలైన ఓట్లు : 4,88,807
వచ్చిన ఓట్లు : 1,25,049
మెజార్టీ : 49,530

45. కుత్బుల్లాపూర్
అభ్యర్థి : కేపీ వివేకానందా
సమీప అభ్యర్థి : కూన శ్రీశైలం గౌడ్
పోలైన ఓట్లు : 6,99,042
వచ్చిన ఓట్లు : 1,87,999
మెజార్టీ : 85,576

46. కూకట్‌పల్లి
అభ్యర్థి : మాధవరం కృష్ణారావు
సమీప అభ్యర్థి : బండి రమేష్
పోలైన ఓట్లు : 4,64,807
వచ్చిన ఓట్లు : 1,35,635
మెజార్టీ : 70,387

47. ఉప్పల్
అభ్యర్థి : బండారి లక్ష్మారెడ్డి
సమీప అభ్యర్థి : ఎం.పరమేశ్వరరెడ్డి
పోలైన ఓట్లు : 5,29,396
వచ్చిన ఓట్లు :
మెజార్టీ : 49,030

48. ఇబ్రహీంపట్నం
అభ్యర్థి : మల్‌రెడ్డి రంగారెడ్డి
సమీప అభ్యర్థి : మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 2,45,459
వచ్చిన ఓట్లు : 1,25,819
మెజార్టీ : 40,145

49. ఎల్‌బీ నగర్
అభ్యర్థి : డి.సుధీర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : సామ రంగారెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,11,380
మెజార్టీ : 22,305

50. మహేశ్వరం
అభ్యర్థి : సబితా ఇంద్రారెడ్డి
సమీప అభ్యర్థి : శ్రీరాములు
పోలైన ఓట్లు : 3,02,762
వచ్చిన ఓట్లు : 99,391
మెజార్టీ : 26,158

51. రాజేంద్రనగర్
అభ్యర్థి : ప్రకాశ్‌గౌడ్
సమీప అభ్యర్థి : తోకల శ్రీనివాస్‌రెడ్డి
పోలైన ఓట్లు : 3,24,917
వచ్చిన ఓట్లు : 1,21,283
మెజార్టీ : 32,305

52. శేర్‌లింగంపల్లి
అభ్యర్థి : అరెకపూడి గాంధీ
సమీప అభ్యర్థి : జగదీశ్వర్‌గౌడ్
పోలైన ఓట్లు : 3,57,074
వచ్చిన ఓట్లు : 1,56,577
మెజార్టీ : 46,647

53. చేవెళ్ల (ఎస్సీ)
అభ్యర్థి : కాలే యాదయ్య
సమీప అభ్యర్థి : భీం భారత్
పోలైన ఓట్లు : 1,94,343
వచ్చిన ఓట్లు : 75,483
మెజార్టీ : 502

54. పరిగి
అభ్యర్థి : రామ్మోహన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : మహేశ్‌రెడ్డి
పోలైన ఓట్లు : 2,01,468
వచ్చిన ఓట్లు : 98,536
మెజార్టీ : 24,022

55. వికారాబాద్ (ఎస్సీ)
అభ్యర్థి : ప్రసాద్‌కుమార్
సమీప అభ్యర్థి : మెతుకు ఆనంద్
పోలైన ఓట్లు : 1,74,296
వచ్చిన ఓట్లు : 86,478
మెజార్టీ : 12,672

56. తాండూర్
అభ్యర్థి : మనోహర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : పైలెట్ రోహిత్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,73,754
వచ్చిన ఓట్లు : 84,662
మెజార్టీ : 6,543

57. ముషీరాబాద్
అభ్యర్థి : ముఠాగోపాల్
సమీప అభ్యర్థి : అంజన్‌కుమార్ యాదవ్
పోలైన ఓట్లు : 1,53,252
వచ్చిన ఓట్లు : 75,207
మెజార్టీ : 37,797

58. మలక్‌పేట్
అభ్యర్థి : అహ్మద్ మీన్ అబ్దుల్ బలాలా
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 6,37,838
వచ్చిన ఓట్లు : 1,86,017
మెజార్టీ : 33,419

59. అంబర్‌పేట్
అభ్యర్థి : కాలేరు వెంకటేశ్
సమీప అభ్యర్థి : కృష్ణయాదవ్
పోలైన ఓట్లు : 1,45,171
వచ్చిన ఓట్లు : 74,416
మెజార్టీ : 24,537

60. ఖైరతాబాద్
అభ్యర్థి : దానం నాగేందర్
సమీప అభ్యర్థి : విజయారెడ్డి
పోలైన ఓట్లు : 1,53,730
వచ్చిన ఓట్లు : 67,368
మెజార్టీ : 22,104

61.జూబ్లీహిల్స్
అభ్యర్థి : మాగంటి గోపినాథ్
సమీప అభ్యర్థి : మహమ్మద్ అజారుద్దీన్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 80328
మెజార్టీ : 17,300

62.సనత్‌నగర్
అభ్యర్థి : తలసాని శ్రీనివాస్‌యాదవ్
సమీప అభ్యర్థి : మర్రి శశిధర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,28,263
వచ్చిన ఓట్లు : 72,557
మెజార్టీ : 41,827

63. నాంపల్లి
అభ్యర్థి : మహ్మద్ మజిద్ హుస్సేన్
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 4,88,807
వచ్చిన ఓట్లు : 1,25,049
మెజార్టీ : 49,530

64. కార్వాన్
అభ్యర్థి : కేసీర్ మొహిద్దిన్
సమీప అభ్యర్థి : అమర్‌సింగ్
పోలైన ఓట్లు : 1,75,865
వచ్చిన ఓట్లు : 83,388
మెజార్టీ : 83,388

65. గోషామాల్
అభ్యర్థి : రాజాసింగ్
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 5,29,396
వచ్చిన ఓట్లు :
మెజార్టీ : 49,030

66. చార్మినార్
అభ్యర్థి : మిర్ జుల్ఫీకర్ అలీ
సమీప అభ్యర్థి : మేఘరాణి అగర్వాల్
పోలైన ఓట్లు : 226117
వచ్చిన ఓట్లు : 89451
మెజార్టీ : 67025

67. చంద్రాయన్‌గుట్ట
అభ్యర్థి : అక్బరుద్దీన్ ఓవైసీ
సమీప అభ్యర్థి : సీతారామ్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,53,771
వచ్చిన ఓట్లు : 99776
మెజార్టీ : 81663

68. యాకుత్‌పుర
అభ్యర్థి : జాఫర్ హుస్సేన్
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 316666
వచ్చిన ఓట్లు : 36174
మెజార్టీ : 2130

69. బహదూర్‌పుర
అభ్యర్థి : మహ్మద్ ముబీన్
సమీప అభ్యర్థి : ఇనాయత్ అలీ
పోలైన ఓట్లు : 1,42,446
వచ్చిన ఓట్లు : 89,451
మెజార్టీ : 67,025

70. సికింద్రాబాద్
అభ్యర్థి : పద్మారావు
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 2,62,517
వచ్చిన ఓట్లు : 78,223
మెజార్టీ : 45,240

71 సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్సీ)
అభ్యర్థి : లాస్య నందిత
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 1,24,064
వచ్చిన ఓట్లు : 58 9 11
మెజార్టీ : 17,164

72. కొడంగల్
అభ్యర్థి : రేవంత్‌రెడ్డి
సమీప అభ్యర్థి : నరేందర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,93,940
వచ్చిన ఓట్లు : 1,07,429
మెజార్టీ : 32,532

73. నారాయణపేట్
అభ్యర్థి : పర్ణికారెడ్డి
సమీప అభ్యర్థి : రాజేందర్ రెడ్డి
పోలైన ఓట్లు : 1,81,708
వచ్చిన ఓట్లు : 84,005
మెజార్టీ : 7,950

74. మహబూబ్‌నగర్
అభ్యర్థి : శ్రీనివాస్ రెడ్డి
సమీప అభ్యర్థి : లక్ష్మారెడ్డి
పోలైన ఓట్లు : 178,069
వచ్చిన ఓట్లు : 87,227
మెజార్టీ : 18,738

75. జడ్చర్ల
అభ్యర్థి : అనిరుధ్‌రెడ్డి
సమీప అభ్యర్థి : లక్ష్మారెడ్డి
పోలైన ఓట్లు : 1,79,652
వచ్చిన ఓట్లు : 89,826
మెజార్టీ : 18,000

76. దేవరకద్ర
అభ్యర్థి : మధుసుధన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : వెంకటేశ్వర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 194,543
వచ్చిన ఓట్లు : 97,271
మెజార్టీ : 500

77. మక్తల్ (కాంగ్రెస్)
అభ్యర్థి : శ్రీహరి
సమీప అభ్యర్థి : చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 178,069
వచ్చిన ఓట్లు : 74,914
మెజార్టీ : 17,525

78. వనపర్తి
అభ్యర్థి : మేఘారెడ్డి
సమీప అభ్యర్థి : నిరంజన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 2,10,739
వచ్చిన ఓట్లు : 1,05,459
మెజార్టీ : 24,200

79. గద్వాల్
అభ్యర్థి : కృష్ణమోహన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : సరిత
పోలైన ఓట్లు : 2,13,283
వచ్చిన ఓట్లు : 93,720
మెజార్టీ : 7,631

80. అలంపూర్ (ఎస్సీ)
అభ్యర్థి : విజయుడు
సమీప అభ్యర్థి : సంపత్ కుమార్
పోలైన ఓట్లు : 1,96,307
వచ్చిన ఓట్లు : 1,06,660
మెజార్టీ : 27,173

81. నాగర్‌కర్నూల్
అభ్యర్థి : రాజేష్ రెడ్డి
సమీప అభ్యర్థి : మర్రి జనార్ధన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,83,098
వచ్చిన ఓట్లు : 86,479
మెజార్టీ : 5431

82. అచ్చంపేట్ (ఎస్సీ)
అభ్యర్థి : వంశీకృష్ణ
సమీప అభ్యర్థి : బాలరాజ్
పోలైన ఓట్లు : 1,93,765
వచ్చిన ఓట్లు : 1,15,337
మెజార్టీ : 49,676

83. కల్వకుర్తి
అభ్యర్థి : కసిరెడ్డి నారాయణరెడ్డి
సమీప అభ్యర్థి : తల్లోజు ఆచారి
పోలైన ఓట్లు : 2,01,285
వచ్చిన ఓట్లు : 75,508
మెజార్టీ : 5,089

84. షాద్‌నగర్
అభ్యర్థి : వీర్లపల్లి శంకర్
సమీప అభ్యర్థి : అంజయ్యయాదవ్
పోలైన ఓట్లు : 1,94,017
వచ్చిన ఓట్లు : 76,947
మెజార్టీ : 6,562

85. కొల్లాపూర్ (కాంగ్రెస్)

అభ్యర్థి : జూపల్లి కృష్ణారెడ్డి
సమీప అభ్యర్థి: హర్షవర్ధన్ రెడ్డి
పోలైన ఓట్లు : 1,90,669
వచ్చిన ఓట్లు : 91,853
మెజార్టీ : 28,981

86. దేవరకొండ (ఎస్టీ)(కాంగ్రెస్)

అభ్యర్థి : బాలునాయక్
సమీప అభ్యర్థి: రవీంద్రకుమార్
పోలైన ఓట్లు : 213881
వచ్చిన ఓట్లు : 111344
మెజార్టీ : 30021

87. నాగార్జనసాగర్ (కాంగ్రెస్)

అభ్యర్థి : జయవీర్‌రెడ్డి
సమీప అభ్యర్థి: నోముల భగత్
పోలైన ఓట్లు : 202,210
వచ్చిన ఓట్లు :1,19,831
మెజార్టీ :45849

88. మిర్యాలగూడ(కాంగ్రెస్)

అభ్యర్థి :బత్తుల లక్ష్మారెడ్డి
సమీప అభ్యర్థి: నల్లమోతు భాస్కరరావు
పోలైన ఓట్లు : 1,91,235
వచ్చిన ఓట్లు : 1.11963
మెజార్టీ : 48684

89. హుజూర్‌గనర్ (కాంగ్రెస్)

అభ్యర్థి : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
సమీప అభ్యర్థి: శానంపూడి సైదిరెడ్డి
పోలైన ఓట్లు : 213702
వచ్చిన ఓట్లు : 116707
మెజార్టీ : 44888

90. కోదాడ (కాంగ్రెస్)

అభ్యర్థి : ఉత్తమ్ పద్మావతి
సమీప అభ్యర్థి: బొల్లం మల్లయ్యయాదవ్
పోలైన ఓట్లు : 206377
వచ్చిన ఓట్లు : 125783
మెజార్టీ : 58679

91.సూర్యాపేట్ (బీఆర్ఎస్)

అభ్యర్థి : జగదీశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి: దామోదర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 230564
వచ్చిన ఓట్లు :75136
మెజార్టీ :4605

92. నల్లగొండ (కాంగ్రెస్)

అభ్యర్థి : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
సమీప అభ్యర్థి: కంచర్ల భూపాల్‌రెడ్డి
పోలైన ఓట్లు :204137
వచ్చిన ఓట్లు : 107405
మెజార్టీ :54332

93. మునుగోడు (కాంగ్రెస్)

అభ్యర్థి :కె. రాజగోపాల్‌రెడ్డి
సమీప అభ్యర్థి:కె. ప్రభాకర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 231197
వచ్చిన ఓట్లు : 118781
మెజార్టీ : 40138

94. భువనగిరి (కాంగ్రెస్)

అభ్యర్థి : కంభం అనిల్‌కుమార్‌రెడ్డి
సమీప అభ్యర్థి: పైళ్ల శేఖర్‌రెడ్డి
పోలైన ఓట్లు :196077
వచ్చిన ఓట్లు : 102744
మెజార్టీ : 26,202

95.నకిరేకల్ (కాంగ్రెస్)

అభ్యర్థి :వేములవీరేశం
సమీప అభ్యర్థి:చిరుమర్తి లింగయ్య
పోలైన ఓట్లు : 201747
వచ్చిన ఓట్లు :1,32,185
మెజార్టీ : 67,849

96. తుంగతుర్తి (ఎస్సీ)(కాంగ్రెస్)

అభ్యర్థి : మందుల సామేల్
సమీప అభ్యర్థి: గాదరి కిశోర్‌కుమార్
పోలైన ఓట్లు : 225237
వచ్చిన ఓట్లు : 129535
మెజార్టీ : 50194

97. ఆలేర్ (కాంగ్రెస్)

అభ్యర్థి :బీర్ల అయిలయ్య
సమీప అభ్యర్థి: గొంగిడిసునీత
పోలైన ఓట్లు : 212102
వచ్చిన ఓట్లు : 122140
మెజార్టీ : 49636

98. జనగాం

అభ్యర్థి : రాజేశ్వర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ప్రతాప్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 98,975
మెజార్టీ : 15,783

99. ఘన్‌పూర్ స్టేషన్ (ఎస్సీ)

అభ్యర్థి : కడియం శ్రీహరి
సమీప అభ్యర్థి : ఇందిర
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,01,696
మెజార్టీ : 7779

100. పాలకుర్తి

అభ్యర్థి : యశస్వినీరెడ్డి
సమీప అభ్యర్థి : దయాకర్‌రావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,24,234
మెజార్టీ : 47,149

101 డోర్నకల్ (ఎస్టీ)

అభ్యర్థి : రామచంద్రునాయక్
సమీప అభ్యర్థి : రెడ్యానాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,15,587
మెజార్టీ : 53,131

102. మహబూబాబాద్ (ఎస్టీ)

అభ్యర్థి : మురళీనాయక్
సమీప అభ్యర్థి : శంకర్‌నాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,16,644
మెజార్టీ : 50,172

103. నర్సంపేట్

అభ్యర్థి : మాధవరెడ్డి
సమీప అభ్యర్థి : సుదర్శన్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,04,185
మెజార్టీ : 1,4185

104. పర్కాల

అభ్యర్థి : ప్రకాశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ధర్మారెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,573
మెజార్టీ : 7,941

105. వరంగల్ పశ్చిమ

అభ్యర్థి : కొండా సురేఖ
సమీప అభ్యర్థి : ప్రదీప్‌కుమార్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66,725
మెజార్టీ : 15,040

106. వరంగల్ తూర్పు

అభ్యర్థి : రాజేందర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : వినయ్‌భాస్కర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,648
మెజార్టీ :15,337

107. వర్ధన్నపేట్ (ఎస్సీ)

అభ్యర్థి : నాగరాజు
సమీప అభ్యర్థి : అరూరి రమేశ్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,06,696
మెజార్టీ : 19458

108. భూపాలపల్లి

అభ్యర్థి : సత్యనారాయణరావు
సమీప అభ్యర్థి : వెంకటరమణారెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,23,116
మెజార్టీ : 52,699

109.ములుగు (ఎస్టీ)

అభ్యర్థి : సీతక్క
సమీప అభ్యర్థి : నాగజ్యోతి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,02,267
మెజార్టీ : 33,700

110. పినపాక (ఎస్టీ)

అభ్యర్థి : వెంకటేశ్వర్లు
సమీప అభ్యర్థి : కాంతారావు
పోలైన ఓట్లు : 158978
వచ్చిన ఓట్లు : 90510
మెజార్టీ : 34506

111. ఇల్లందు (ఎస్టీ)

అభ్యర్థి : కోరం కనకయ్య
సమీప అభ్యర్థి : బానోత్ హరిప్రియ
పోలైన ఓట్లు : 1,74,904
వచ్చిన ఓట్లు : 1,06,734
మెజార్టీ : 55,718

112. ఖమ్మం

అభ్యర్థి : టీ.నాగేశ్వరరావు
సమీప అభ్యర్థి : అజయ్‌కుమార్
పోలైన ఓట్లు : 23,6224
వచ్చిన ఓట్లు : 1,36,061
మెజార్టీ : 49,381

113. పాలేరు

అభ్యర్థి : పి. శ్రీనివాసరెడ్డి
సమీప అభ్యర్థి : ఉపేందర్ రెడ్డి
పోలైన ఓట్లు : 2,15,969
వచ్చిన ఓట్లు : 12,7820
మెజార్టీ : 56,650

114. మధిర (ఎస్సీ)


అభ్యర్థి : భట్టి విక్రమార్క
సమీప అభ్యర్థి : లింగాల కమల్‌రాజ్
పోలైన ఓట్లు : 1,96,419
వచ్చిన ఓట్లు : 1,08,970
మెజార్టీ : 35,452

115. వైరా (ఎస్టీ)

అభ్యర్థి : రాందాస్ నాయక్
సమీప అభ్యర్థి : మదన్‌లాల్
పోలైన ఓట్లు : 1,69,457
వచ్చిన ఓట్లు : 93,913
మెజార్టీ : 33,050

116.సత్తుపల్లి (ఎస్సీ)

అభ్యర్థి : మట్టా రాగమయి
సమీప అభ్యర్థి : వెంకటవీరయ్య
పోలైన ఓట్లు : 2,12,605
వచ్చిన ఓట్లు : 1,09,449
మెజార్టీ : 18,475


117. కొత్తగూడెం

అభ్యర్థి : సాంబశివరావు
సమీప అభ్యర్థి : జలగం వెంకట్రావ్
పోలైన ఓట్లు : 18,6347
వచ్చిన ఓట్లు : 79,155
మెజార్టీ : 26,184

118. అశ్వరావ్‌పేట (ఎస్టీ)

అభ్యర్థి : ఆదినారాయణ
సమీప అభ్యర్థి : మెచ్చా నాగేశ్వరరావు
పోలైన ఓట్లు : 1,35,497
వచ్చిన ఓట్లు : 74,420
మెజార్టీ : 28,457

119. భద్రాచలం (ఎస్టీ)

అభ్యర్థి : తెల్లం వెంకట్రావు
సమీప అభ్యర్థి : వీరయ్య
పోలైన ఓట్లు : 1,17,447
వచ్చిన ఓట్లు : 52,912
మెజార్టీ : 5,755



బీఆర్‌ఎస్‌కు నిరుద్యోగుల వాత

ఎన్నికల్లో హామీ ఇచ్చినా అమలు కాని 'భృతి'

- ఉద్యోగాల భర్తీని పట్టించుకోని ప్రభుత్వం
- టీఎస్‌పీఎస్సీ తీరుపై అసంతృప్తి
- ప్రశ్నాపత్రాల లీకేజీతో ఇబ్బందులు
- కాంగ్రెస్‌వైపు మొగ్గిన యువత

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

'ఒక్కొక్కరికీ నెలకు రూ.3,016 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తాం.'అంటూ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. ఆ పార్టీ మ్యానిఫెస్టోలోనూ ప్రకటించారు. ఎన్నికల్లో మామీ ఇచ్చినా ఐదేండ్లలోనూ నిరుద్యోగ భృతిని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదు. దీంతో నిరుద్యోగుల్లో ఈ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. అయితే ఈ ఎన్నికల సందర్భంగానైనా నిరుద్యోగుల కోసం బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో ఏదో ఒక హామీ ఇస్తారని ఆశించారు. కానీ అందులోనూ వారి ఊసే ఎత్తలేదు. నిరుద్యోగులు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలనే ప్రస్తావించలేదు. దీంతో బీఆర్‌ఎస్ తీరు పట్ల నిరుద్యోగులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ మోసం చేసిందన్న అభిప్రాయానికి వచ్చారు. అదును కోసం ఎదురుచూసిన నిరుద్యోగులు ఈ ఎన్నికల్లో ప్రతీకారం తీర్చుకున్నారు. కాంగ్రెస్‌కు అండగా నిలిచి బీఆర్‌ఎస్‌ను ఓడించడంలో కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ గెలిచిన అన్ని నియోజకవర్గాల్లోనూ ఇది స్పష్టంగా కనిపించింది. బీఆర్‌ఎస్‌ను ఓడించాలంటూ ఓయూ జేఏసీ నేతలు, యువజన సంఘాలు గ్రామగ్రామాన తిరిగి


(ఫైల్)

ప్రచారం చేశాయి. జాగో తెలంగాణ పేరుతో నిరుద్యోగ చైతన్య బస్సుయాత్రను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ ఇచ్చే డబ్బు, మద్యానికి ఓటు వేస్తే తమ జీవితాలు ఆగమవుతున్నాయని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఇది ప్రజలను ఆలోచింపచేసింది. అందుకే అటు నిరుద్యోగులు, ఇటు ఉద్యోగులు, సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజలు సైతం బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌కు ఓటేశారు. అందుకే అధికార పార్టీ ఓటమిని చవిచూసింది.

కొలువులు రాక మానసిక వేదన

నీళ్లు, నిధులు, నియామకాలు అన్న నినాదం పేరుతో తెలంగాణ ఉద్యమం సాగింది. ప్రత్యేక రాష్ట్రం వస్తే అందరికీ ఉద్యోగాలు వస్తాయని యువకులు ఆ ఉద్యమంల్లో పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎంతో మంది ఆత్మబలిదానాలు చేశారు. తెలంగాణ వచ్చినా బీఆర్‌ఎస్ పాలనలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయమే తెలంగాణలోనూ జరిగిందన్న అభిప్రాయానికి నిరుద్యోగులొచ్చారు. ఇంకోవైపు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) వ్యవహరించిన తీరు నిరుద్యోగుల్లో ఆగ్రహానికి కారణంగా ఉన్నది. ప్రశ్నాపత్రాల లీకేజీ, రాతపరీక్షలు రద్దు కావడం, వాయిదా పడడం వంటి కారణాలతో నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా మొదటిసారి, హైకోర్టు ఆదేశాలతో రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ రాతపరీక్షలు వాయిదా పడ్డాయి. గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలను కూడా టీఎస్‌పీఎస్సీ, ఎన్నికల కారణంగా డీఎస్సీ రాతపరీక్షలను విద్యాశాఖ వాయిదా వేశాయి. దీంతో జీవితాలు నాశనమయ్యాయన్న అభిప్రాయానికి నిరుద్యోగులు బలంగా వచ్చారు. ఒకవైపు విలువైన సమయం, ఇంకోవైపు డబ్బు వృధా అయ్యాయన్న మానసిక ఆవేదనకు వచ్చారు. ఎన్నికల్లో నిరుద్యోగుల అంశం కీలకంగా పనిచేసింది. అధికారంలోకి వస్తే టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తామంటూ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు 1.60 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని ప్రకటించారు. ఇంకోవైపు పరీక్షలు వాయిదా పడడంతో మనస్థాపానికి గురైన ప్రవళిక ఆత్మహత్య సంచలనమైంది. ప్రేమకారణంతోనే ఆత్మహత్యకు పాల్పడిందనీ, గ్రూప్స్ పరీక్షలకు దరఖాస్తు చేయలేదంటూ మంత్రి కేటీఆర్ ప్రకటించి అభాసుపాలయ్యారు. ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైంది. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తామని హామీ ఇచ్చింది. అందుకే నిరుద్యోగులు ఎక్కువ మంది కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ గెలుపులో కీలక భూమిక పోషించారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు 44,646 ఓట్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజక వర్గం నుంచి పోటీచేసిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు విషయం తెలిసిందే.ఆయనకు 44,646 ఓట్లు వచ్చాయి. రాష్ట్రంలో బీఎస్పీ అభ్యర్థులకు మొత్తం 3,21,048(1.37 శాతం) ఓట్లు రావటం విశేషం. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తన ప్రచారానికి ఎన్ని ఆటంకాలు సృష్టించినా..బహుజన వాదాన్ని ప్రజల్లోకి తీసుకుపోవటం వల్లనే ఆ మాత్రం ఓట్లు వచ్చాయని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.మరో పక్క డబ్బు, మద్యంతోపాటు ప్రభుత్వ యంత్రాంగం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కదిలికలపై కేంద్రీకరించి స్వేచ్ఛగా ప్రజలను కలవకుండా చేశారని వారు ఆరోపిస్తున్నారు.

8 స్థానాల్లో బీజేపీ గెలుపు

- 68 నియోజకవర్గాల్లో డిపాజిట్ గల్లంతు
- ప్రభావం చూపని జనసేన..ఆదరించని సెటిలర్లు
- కూకట్‌పల్లిలో మినహా మిగతా చోట్ల 4వేల లోపే
- అన్నిచోట్లా డిపాజిట్ గల్లంతు
- గెలుస్తారనుకున్నోళ్ల ఓటమి..అంచనా లేనోళ్ల గెలుపు
- కామారెడ్డిలో వెంకటరమణారెడ్డి గెలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎనిమిది స్థానాల్లో గెలుపొందింది. రాష్ట్రంలో 20కిపైగా సీట్లు వస్తాయనీ, తద్వారా కింగ్‌మేకర్ పాత్ర పోషించాలనే ఆశ ఆదిలోనే ఆవిరైంది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ఊహించిందేమీ జరగలేదు. బెంగాల్‌లో మమతాబెనర్జీపై సువేందు సర్కారును ప్రయోగించినట్టే ఇక్కడ సీఎం కేసీఆర్‌పై ఈటలను బీజేపీ ఎక్కుపెట్టింది. కానీ, అది బూమరాంగ్ అయింది. సీఎం కేసీఆర్ చేతిలో 45031 ఓట్ల భారీ తేడాతో ఈటల ఓటమి చవిచూశారు. తన సొంత నియోజకవర్గమైన హుజురాబాద్‌లో తగిన ప్రచారం చేసుకోకపోవడంతో ఆయన అక్కడా 16 వేల పైచిలుకు ఓట్లతో పరాజయం పాలయ్యారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థి కృష్ణయాదవ్ ఓడిపోయారు. ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్‌లో గట్టెక్కలేకపోయారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అధిష్టానం వద్ద పట్టుబట్టిమరీ తన అనుచరుడు పూసరాజుకు ముషీరాబాద్ సీటును ఇప్పించుకున్నాడు. కానీ, గెలిపించుకోలేకపోయాడు. అధిష్టానం విజయం సాధిస్తారని భావించిన నేతలంతా ఓడిపోయారు. ఊహించని నేతలు గెలిచారు. కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌ను, టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డిలను వెనక్కి తోచి బీజేపీ అభ్యర్థి కె.వెంకటరమణారెడ్డి సంచలన విజయం సాధించారు. బీజేపీ గెలిచిన ఎనిమిది స్థానాల్లో ఒక్క ఆదిలాబాద్ జిల్లాలోనే నాలుగున్నాయి. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టి రెండేండ్లుగా ఆ పార్టీ పనిచేసినప్పటికీ ఆ స్థానాల్లో ఒక్కటి కూడా గెలవలేదు. ఎస్సీ వర్గీకరణను చూపెట్టి మందకృష్ణ మాదిగతో విశ్వరూపసభ పెట్టించి దళితుల ఓట్లు పొందాలనే ఆశ నెరవేరలేదు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో కమలం పార్టీ ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయింది. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు తామే ప్రత్యామ్నాయం అని ప్రచారం చేసిన ఆ పార్టీని తెలంగాణ ప్రజలు నమ్మలేదు. బీసీని సీఎం చేస్తామన్న మాటల్ని విశ్వసించలేదు. మొత్తం 68 స్థానాల్లో ఆ పార్టీ డిపాజిట్లను కోల్పోయింది. అమిత్‌షా 11 నియోజకవర్గాల్లో ప్రచారం చేయగా ఎక్కడ కూడా గెలవలేదు. మోడీ ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో రెండు చోట్లనే (కామారెడ్డి, నిర్మల్)లో విజయం సాధించింది. యోగి ఆదిత్యనాథ్ 8 నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. అందులో సిర్పూర్, గోషామహల్ స్థానాల్లోనే గెలిచింది. నడ్డా ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో చాలా చోట్ల ఆ పార్టీకి డిపాజిట్ దక్కలేదు. కేంద్ర మంత్రులు, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఇతర రాష్ట్రాల నేతలు ప్రచారం చేసిన చోట ఆ పార్టీకి ఆశించిన ఓట్లు రాలలేదు. రాష్ట్రంలో మొత్తం 111 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 68 నియోజకవర్గాల్లో డిపాజిట్లను కోల్పోయింది. అయితే, బీజేపీ బలం గత ఎన్నికలతో పోలిస్తే పెరిగింది. 2018 ముందస్తు ఎన్నికల్లో 7.1 శాతం ఓట్లను పొందిన ఆ పార్టీ ప్రస్తుత ఎన్నికల్లో 13.90 శాతం ఓట్ల సాధించి మూడోస్థానంలో నిలిచింది. జనసేనతో పొత్తు పెట్టుకుని ఏపీ సెటిలర్ల ఓట్లు దక్కించుకోవాలనే ఎత్తుగడ పారలేదు. పైగా, జనసేనకు కేటాయించిన సీట్లలో ఎక్కడ కూడా డిపాజిట్ దక్కలేదు. ఒక్క కూకట్‌పల్లి నియోజకవర్గంలోనే ఆ పార్టీ అభ్యర్థి అత్యధికంగా 39711 ఓట్లు సాధించారు. మిగతా ఏడు నియోజకవర్గాల్లో 4080 ఓట్లను మించలేదు.

నోటాకు 1,71,885 ఓట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నన్ ఆఫ్ ది ఎబో (నోటా) కు 1,71,885 ఓట్లు పోలయ్యాయి. పోటీ చేసిన అభ్యర్థుల్లో తమకు ఎవరు నచ్చని సందర్భంలో నోటాకు ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజక వర్గాల్లో అత్యధికంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 4,079 ఓట్లు నోటాకు పోల్ కాగా, అత్యల్పంగా ఆలేరు నియోజకవర్గంలో 73 ఓట్లు మాత్రమే పోల్ అయినట్టు ఎన్నికల సంఘం తెలిపింది. 500 ఓట్ల లోపు అదిలాబాద్, హుస్నాబాద్‌లలో నోటాకు ఓట్లు పోల్ కాగా శేరిలింగంపల్లి, వర్ధన్నపేట, మేడ్చల్ నోయోజకవర్గాల్లో మూడు వేలకు పైగా ఓట్లు పోలయ్యాయి. రెండు వేలకు పైగా ఉప్పల్, సిర్పూర్, పటాన్‌చెరు, పాలకుర్తి, నిజామాబాద్ రూరల్, అచ్చంపేట, ఆలంపూర్, బెల్లంపల్లి, బోథ్, ధర్మపురి, దుబ్బాక, ఖానాపూర్, కొండంగల్, కూకట్ పల్లి, ఎల్బీనగర్, మహేశ్వరం, మల్కాజిగిరి,మొత్తం 17 స్థానాల్లో నోటాకు రెండు వేలకు పైగా ఓట్లు పోలయ్యాయి.

సాగర్ వద్ద హైడ్రామాకు తెర

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ డ్యామ్‌పై నాలుగు రోజుల హైడ్రామాకు తెరపడింది. డ్యాంను సీఆర్పీఎఫ్ బలగాలు ఆధీనంలోకి తీసుకున్నాయి. డ్యాంపై ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా వేసిన కంచెను, భారీకేడ్లను ఆదివారం ఉదయం తొలగించారు. ప్రాజెక్ట్ పర్యవేక్షణ బాధ్యతలను కృష్ణా బోర్డు, కేంద్ర బలాగాలకు అప్పగించడం, దానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు అంగీకరించిన నేపథ్యంలో డ్యామ్‌ను స్వాధీనం చేసుకున్నాయి. కుడి కాలువకు నీటి విడుదల కూడా బంద్ చేశారు.

వారసులు.. కుటుంబ సభ్యులు..

ఎన్నికల్లో గెలుపోటములు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు వెలువడ్డాయి. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనున్నది. అయితే ఈ ఎన్నికల్లో కొన్ని చోట్ల ఒకే కుటుంబం నుంచి (అన్నా, తమ్ముళ్లు, మామా అల్లుళు .., భార్యా భర్తలు)పలువురు బరిలో నిలవగా కొందరు ఓటమి, మరికొందరిని గెలుపు వరించింది.

కోమటిరెడ్డి బ్రదర్స్..

అసెంబ్లీ ఎన్నికల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ ఘన విజయం సాధించారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ తరపున వీరు పోటీ చేశారు.మునుగోడులో రాజగోపాల్ రెడ్డి 21వేల మెజార్టీతో గెలుపొందగా, ఆయన అన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండలో 54వేలకు పైగా మెజార్టీతో భారీ విజయాన్ని అందుకున్నారు.

గడ్డం సోదరులు..

గడ్డం వినోద్, గడ్డం వివేక్ విజయం సాధించారు. వినోద్ బెల్లంపల్లి నియోజక వర్గం నుంచి ఆయన సోదరుడు వివేక్ చెన్నూరు అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ తరపున బరిలో దిగారు. ఇద్దరూ విజయం సాధించటం గమనార్హం.

భార్యాభర్తలు..

ఎన్నికల్లో భార్యభర్తలు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పద్మావతి రెడ్డి భారీ విజయాన్ని అందుకున్నారు. హుజూర్‌నగర్‌నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ నుంచి పోటీలో నిలిచిన ఆయన భార్య పద్మావతిరెడ్డి ఘన విజయం సాధించారు.

మామా అల్లుళ్లు..

మేడ్చల్ నియోజక వర్గం నుంచి మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరిలో ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి బీఆర్‌ఎస్ తరపున పోటీ చేసి గెలుపొందారు.

కేసీఆర్..కేటీఆర్..

తండ్రికొడుకులు సీఎం కేసీఆర్, కేటీఆర్ పోటీలో ఈ సారి కూడా ఉన్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేయగా కామారెడ్డిలో ఓటమి చవిచూశారు. గజ్వేల్‌లో గెలుపొందారు. కుమారుడు కేటీఆర్ సిరిసిల్లలో బరిలో దిగారు. భారీ మెజారిటీతో గెలుపొందారు.

మైనంపల్లి హనుమంతరావు, ఆయన కుమారుడు మైనంపల్లి రోహిత్ కాంగ్రెస్ తరపున బరిలోకి దిగారు.

మెదక్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన రోహిత్ గెలుపొందగా, మల్కాజిగిరి అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేసిన మైనంపల్లి హనుమంతరావు ఓటమి పాలయ్యారు.

ఓడిన బంధువులు..

వరంగల్ తూర్పు అసెంబ్లీ స్థానం నుంచి ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్ బీజేపీ తరపున పోటీలో నిలిచారు. ఆయన సోదరుడు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ తరపున బరిలో నిలిచారు. ఇద్దరూ ఓటమి పాలయ్యారు.

అత్త..అల్లుడు..

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి బీఆర్‌ఎస్ తరపున బాల్కొండ అసెంబ్లీ స్థానం నుంచి బరిలో ఉండగా..ఆయన మేనత్త అన్నపూర్ణమ్మ బీజేపీ తరపున బరిలో నిలిచారు. చివరకు వేముల ప్రశాంత్‌రెడ్డి విజయం సాధించారు.